ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 67 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ గురువారం 13 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :9 ISSUE : 67 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA THU 13 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



## 2029 నాటికి ప్రతి పేదవాడికి సొంతిల్లు

### అన్నమయ్య జిల్లా రాయచోటిలో 'ప్రజావేదిక' కార్యక్రమం

- గృహ నిర్మాణ రంగాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారు చేశారు: సీఎం చంద్రబాబు
- 2029 నాటికి పేదలందరికీ సొంతింటి కలను సాకారం చేస్తామని వెల్లడి
- గృహ నిర్మాణానికి ముస్లింలకు రూ.50 వేల అదనపు సాయం ప్రకటన
- గత ప్రభుత్వం ఎగ్గొట్టిన రూ.900 కోట్ల బిల్లులను చెల్లిస్తామని హామీ
- ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుతో మహిళలకు ప్రోత్సాహం
- ఉగాది నాటికి రాష్ట్రవ్యాప్తంగా మరో 5.9 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు
- ఇంటింటికీ సోలార్ విద్యుత్, ఇంటర్నెట్ అందిస్తామన్న ముఖ్యమంత్రి

**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో 2029 నాటికి ఇల్లు లేని నిరుపేద అనేవారే ఉండకూడదని, ప్రతి ఒక్కరికీ సొంతిల్లు నిర్మించి ఇవ్వడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇల్లు అంటే కేవలం నాలుగు గోడలు కాదని, అదొక గౌరవం, భద్రత, భవిష్యత్తుకు చిరునామా అని ఆయన అభివర్ణించారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో బుధవారం జరిగిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించిన అనంతరం ఏర్పాటు చేసిన ఈ సభలో ఆయన కీలక ప్రకటనలు చేశారు.

**గత పాలనపై తీవ్ర విమర్శలు**

గత ఐదేళ్ల పాలనలో గృహ నిర్మాణ రంగాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారు చేశారని చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. పేదలకు ఇళ్లు కట్టిస్తామని చెప్పి మాట నిలబెట్టుకోలేకపోగా, కనీసం మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని ఆరోపించారు. "తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం వరకు దేశంలో ఏ ప్రభుత్వం కూడా పేదలకు పక్కా ఇళ్లు కట్టించలేదు. గుడిసెలు గాలొస్తే కొట్టుకుపోయేవి. కానీ పేదవాడికి పక్కా ఇల్లు ఉండాలని ఆలోచించిన మహానుభావుడు ఎన్టీఆర్. కూడు, గూడు, గుడ్డ నినాదంతోనే టీడీపీ పుట్టింది. మేం 2014-19 మధ్య 8 లక్షల ఇళ్లు కట్టిస్తే, గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4.73 లక్షల ఇళ్లను రద్దు చేసింది. సొంతంగా ఇల్లు కట్టుకున్న 2.73 లక్షల మందికి ఇవ్వాల్సిన రూ.900 కోట్లు ఎగ్గొట్టారు. ఆ బకాయిలను మా ప్రభుత్వం చెల్లిస్తుంది" అని హామీ ఇచ్చారు.
పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు తాము ఇస్తే, గత పాలకులు పట్టణాల్లో సెంటు,

వివరాలు 2లో..

## యువత కలల సాకారం కోసం కృషి చేయాలి



- అమీర్‌పేట కోచింగ్ సెంటర్లు 3 నెలల శిక్షణతోనే అవకాశాలు కల్పిస్తున్నాయి: మంత్రి నారా లోకేశ్
- అమరావతిలో 'హయ్యర్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ - 2025'
- ముఖ్య అతిథిగా మంత్రి నారా లోకేశ్
- భారత్ 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడమే లక్ష్యమని వెల్లడి
- ఉన్నత విద్యారంగంలో సంస్కరణలు అత్యవసరని ఉద్ఘాటన
- నైపుణ్యాల కొరతను అధిగమించేందుకు స్కిల్ సెన్సస్

**పెన్ పవర్ డెస్క్:**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతతో భారతదేశం త్వరలోనే 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని, అయితే మన అసలైన లక్ష్యం దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమేనని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ బృహత్తర లక్ష్యాన్ని వేగంగా చేరుకోవాలంటే ఉన్నత విద్యారంగంలో సమూలమైన సంస్కరణలు తీసుకురావడం అత్యవసరమని ఆయన స్పష్టం చేశారు. అమరావతిలో సీఐఐ సదరన్ రీజియన్, విట్-ఏపీ సంయుక్తంగా నిర్వహించిన 'హయ్యర్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ %-% 2025'కు లోకేశ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.'భారతదేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక

వివరాలు 2లో..

## ఢిల్లీ పేలుడు వెనుక ఆరుగురు డాక్టర్లు.. ఈ ఘటనలోనూ హైదరాబాదీ లింకు!



- ఢిల్లీ ఎర్రకోట వద్ద బాంబు పేలుడు
- వెలుగులోకి వచ్చిన వైట్-కాలర్ ఉగ్రవాద ముఠా
- నిందితుల్లో ఆరుగురు డాక్టర్లు, ఇద్దరు మత గురువులు
- వివిధ రాష్ట్రాల్లో 2,900 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం
- కేసును దర్యాప్తు చేస్తున్న జాతీయ దర్యాప్తు సంస్థ NIA
- గణతంత్ర దినోత్సవం నాడే దాడికి మొదట ప్లాన్

వివరాలు 2లో..

## గుంటూరులో ఉద్రిక్తత... పోలీసులతో అంబటి రాంబాబు వాగ్వాదం



- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరిస్తున్నా రంటూ వైసీపీ ఆందోళనలు
- గుంటూరులో మాజీ మంత్రి అంబటి రాంబాబు ర్యాలీకి అడ్డంకి
- అంబటి, పట్టాభిపురం సీఐ మధ్య తీవ్ర వాగ్వాదం
- సీఐ తీరుపై మండిపడిన అంబటి.. లోకేశ్ బంధువంటూ ఆరోపణ
- ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- ప్రైవేటీకరణ ఆపే వరకు ఉద్యమం ఆగదని స్పష్టం

వివరాలు 2లో..

## తప్పు చేశాను.. ఇకపై చేయను..



- ఆ యాప్స్‌లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా నష్టపోతున్నారు... ఈ విషయంలో చేసిన తప్పుకు క్షమించండి: ప్రకాశ్ రాజ్
- బెట్టింగ్ యాప్‌ల కేసులో సిట్ ఎదుట విచారణకు హాజరైన ప్రకాశ్ రాజ్
- 2016లో తాను ప్రమోట్ చేశానని, ఆ తర్వాత దానిని రద్దు చేసుకున్నానని వెల్లడి
- తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పుతప్పే అన్న ప్రకాశ్ రాజ్

వివరాలు 2లో..

## దేశంలోని ఆరు ఎయిర్ పోర్టులకు బాంబు బెదిరింపులు.. రంగంలోకి బాంబు స్క్వాడ్స్

- ఇండిగో విమానాలకు బాంబు బెదిరింపు.. మెయిల్ పంపిన దుండగులు
- ఢిల్లీ, కోల్‌కతా, తిరువనంతపురం నుంచి నడుస్తున్న విమానాశ్రయాల్లో బాంబు అమర్చినట్లు బెదిరింపులు
- విమానాశ్రయ అధికారులను అలర్ట్ చేసిన అధికారులు
- విమానాన్ని ఐసోలేషన్ బేకు తరలించిన అధికారులు




**పెన్ పవర్ డెస్క్:**ఇండిగో విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. బుధవారం గురుగ్రామ్‌లోని ఇండిగో ప్రధాన కార్యాల యానికి గుర్తు తెలియని

వివరాలు 2లో..

## ఉగ్రవాదం మన ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేదు..

### ఢిల్లీ పేలుడుపై ఇజ్రాయెల్ ప్రధాని వ్యాఖ్యలు

- ఢిల్లీ కారు పేలుడు ఘటనపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందన
- ఉగ్రవాదం మన స్థైర్యాన్ని దెబ్బతీయలేదని వ్యాఖ్య
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతు ప్రకటించిన ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి

**పెన్ పవర్ డెస్క్:**దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకో ట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



వివరాలు 2లో..

## డబ్బు కోసమే చంద్రబాబు కుట్ర.. మెడికల్ కాలేజీల భూములు రూ.100కే అమ్మకం



- సీఎం చంద్రబాబుపై పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తీవ్ర ఆరోపణలు
- లక్షల కోట్ల విలువైన మెడికల్ కాలేజీ భూములను కట్టబెడుతున్నారని విమర్శ
- పుంగనూరులో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ
- ప్రైవేటీకరణతో 2150 మెడికల్ సీట్లు కోల్పోతామని ఆవేదన
- డబ్బు ఆశతోనే చంద్రబాబు కుటుంబం కుట్ర చేస్తోందని ఆరోపణ

వివరాలు 2లో..

## నేడు ఉదయం 9 గంటలకు ఒక బిగ్ న్యూస్ వింటారు

- 2019లో ప్రాజెక్టులు నిలిపేసిన ఓ కంపెనీ ఏపీకి తిరిగొస్తోందన్న మంత్రి నారా లోకేశ్
- 'ఎక్స్' వేదికగా వెల్లడి
- ఆ సంస్థ తుపానులా ఆ సంస్థ రాష్ట్రంలోకి అడుగుపెట్టనుందని వ్యాఖ్య
- #InvestInAP హ్యాష్‌ట్యాగ్‌తో పోస్ట్ చేయడంతో పెరిగిన ఆసక్తి
- ఆ కంపెనీ ఏదనే దానిపై సర్వత్రా ఉత్కంఠ



వివరాలు 2లో..

## మోదీ డిగ్రీ వివరాలపై స్పందించండి... ఢిల్లీ వర్సిటీకి హైకోర్టు నోటీసులు




వివరాలు 2లో..

- అభ్యంతరాలు చెప్పేందుకు వర్సిటీకి 3 వారాల గడువు
- సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన అప్పీళ్లు
- పిటిషనర్లలో ఆప్ నేత సంజయ్ సింగ్, ఆర్టీఐ కార్యకర్త నీరజ్

## భూటాన్ నుంచి నేరుగా ఆసుపత్రికి ప్రధాని మోదీ... ఎర్రకోట పేలుడు బాధితులకు పరామర్శ

- భూటాన్ పర్యటన ముగించుకుని తిరిగొచ్చిన ప్రధాని మోదీ
- ఢిల్లీలోని లోక్ నాయక్ జైప్రకాశ్ ఆసుపత్రిలో బాధితులతో మాట్లాడిన వైనం
- త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష



**పెన్ పవర్ డెస్క్:**భూటాన్ పర్యటన ముగించుకుని నేడు దేశానికి తిరిగి వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విమానాశ్రయం నుంచి నేరుగా ఢిల్లీలోని

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

## ఢిల్లీ పేలుడు వెనుక ఆరుగురు డాక్టర్లు.. ఈ ఘటనలోనూ హైదరాబాదీ లింకు!

దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలో జరిగిన అత్యంత తీవ్రత కలిగిన బాంబు పేలుడు దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ దాడి వెనుక డాక్టర్లు, మత గురువులు, ఇతర నిపుణులతో కూడిన ఒక 'వైట్-కాలర్ ఉగ్రవాద ముఠా' ఉన్నట్లు దర్యాప్తులో తేలడం సంచలనంగా మారింది. జైష్-ఇ-మొహమ్మద్ (%జీవవీ%), అన్సార్ ఘజ్వత్-ఉల్-హింద్ (%ూ+బు౧%) వంటి నిషేధిత ఉగ్రవాద సంస్థలతో ఈ ముఠాకు సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. కాగా, ఈ పేలుడు వెనుక ఉన్న డాక్టర్లలో ఒకరు హైదరాబాద్ కు చెందిన వారు కావడం గమనార్హం. గతంలోనూ అనేక ఉగ్రదాడులకు హైదరాబాదీ లింకులు బట్టబయలయ్యాయి.జమ్మూ కాశ్మీర్, హర్యానా, ఉత్తరప్రదేశ్ పోలీసులు కేంద్ర ఏజెన్సీలతో కలిసి సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి ఈ నెట్‌వర్క్‌ను ఛేదించారు. ఈ కేసులో భాగంగా ఏడుగురిని అరెస్టు చేశారు. వీరిలో హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఉన్న అల్-ఫలాహ్ యూనివర్శిటీకి చెందిన వైద్యులు కూడా ఉన్నారు. వివిధ రాష్ట్రాల్లో జరిపిన సోదాల్లో 2,900 కిలోలకు పైగా పేలుడు పదార్థాలు, తుపాకులు, ఇతర ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు తీవ్రత దృష్ట్యా జాతీయ దర్యాప్తు సంస్థ (%చీ×ూ%) దర్యాప్తును చేపట్టింది.ఈ ముఠా సభ్యులు ఎన్‌క్రిప్టెడ్ ఛానెళ్ల ద్వారా ఒకరితో ఒకరు సంప్రదింపులు జరిపినట్లు, పేలుడు పదార్థాలను రహస్యంగా రవాణా చేసినట్లు తేలింది. అల్-ఫలాహ్ యూనివర్శిటీలో 52 మంది విద్యార్థులు, సిబ్బందిని ప్రశ్నించిన తర్వాత కీలక సమాచారం లభించింది. ఈ కుట్ర వెనుక పాకిస్థాన్ హస్తం ఉన్నట్లు నిందితుల ఫోన్లలో లభించిన నంబర్ల ద్వారా అధికారులు అనుమానిస్తున్నారు.

**పేలుడు ఘటన వివరాలు**

ఎర్రకోట వద్ద జరిగిన పేలుడుకు అమ్మోనియం నైట్రేట్ ఉపయోగించినట్లు ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ (%ఖీూ%) నివేదికలో వెల్లడైంది. డాక్టర్ ఉమర్ ఉన్ నబీ అనే వ్యక్తి ఐ20 కారును నడుపుతూ ఈ దాడికి పాల్పడినట్లు, పేలుడు సమయంలో అతను కారులోనే ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ ఘటన అనంతరం ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు.

**ఈ కేసులోని ఆరుగురు డాక్టర్ల వివరాలు**

1. డాక్టర్ ముజమ్మిల్ గనై (35, పుల్వామా): ఈ కేసులో కీలక నిందితుడు. అల్-ఫలాహ్ యూనివర్శిటీలో డాక్టర్‌గా, ఎంబీబీఎస్ విద్యార్థులకు అధ్యాపకుడిగా పనిచేస్తున్నాడు. ఇతని అద్దె ఇంటి నుంచి 358 కిలోల అమ్మోనియం నైట్రేట్, క్రింకోవ్ అసాల్ట్ రైఫిల్, 91 తూటాలు, పిస్టల్, రిమోట్ కంట్రోల్స్ స్వాధీనం చేసుకున్నారు. జనవరి 26నే దాడి చేయాలని ప్లాన్ చేసి, రెక్కీ కూడా నిర్వహించాడు.
2. డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్ (కుల్గాం): ముజమ్మిల్, ఉమర్‌లకు అత్యంత సన్నిహితుడు. ఇతడిని ఉత్తరప్రదేశ్‌లోని సహరన్‌పూర్‌లో అరెస్టు చేశారు. శ్రీనగర్ జీఎంసీలోని తన లాకర్ నుంచి ఏకే-47 రైఫిల్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పేలుడు పదార్థాలను రవాణా చేయడంలో, దాచిపెట్టడంలో ఇతనిది కీలక పాత్ర.
3. డాక్టర్ ఉమర్ ఉన్ నబీ (పుల్వామా): పేలుడుకు ఉపయోగించిన ఐ20 కారును నడిపింది ఇతనే. దాడిని ప్రత్యక్షంగా అమలు చేశాడు. ముజమ్మిల్, అదీల్‌తో కలిసి లాజిస్టిక్స్ సమన్వయం చేశాడు.
4. డాక్టర్ షాహీన్ సయీద్ (లక్నో): ముజమ్మిల్‌కు సన్నిహితురాలు. ఫరీదాబాద్‌లోని కారు నుంచి అసాల్ట్ రైఫిల్‌ను శ్రీనగర్‌కు తరలించింది. కమ్యూనికేషన్, రసాయనాల సేకరణలో పాలుపంచుకుంది.
5. డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్ (హైదరాబాద్): చైనాలో ఎంబీబీఎస్ పూర్తి చేశాడు. రాజేంద్రనగర్‌లో షవర్మా వ్యాపారం చేస్తున్నాడు. ఇతడిని గుజరాత్ ఏటీఎస్ నవంబర్ 8న అరెస్టు చేసింది. టెలిగ్రామ్ ద్వారా ఉగ్రవాదం వైపు ఆకర్షితుడయ్యాడు. రెండు గ్లాక్ పిస్టల్స్, ఒక బెరెట్టా, 4 కిలోల రిసిన్ విషం తయారీకి వాడే పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.
6. డాక్టర్ సజాద్ మాలిక్ (పుల్వామా): ఉమర్‌కు స్నేహితుడు. ఈ కేసులో ఇతడి పాత్రపై ఆరా తీసేందుకు పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు.

ఇతర నిందితులు

షోపియాన్‌కు చెందిన ఇమామ్ ఇర్ఫాన్ అహ్మద్ యువ డాక్టర్లను ఉగ్రవాదం వైపు మళ్లించగా, మేవాత్‌కు చెందిన మౌల్వీ హాఫీజ్ మహ్మద్ ఇష్తియాక్ తన ఇంటిలో 2,500 కిలోల పేలుడు పదార్థాలను దాచినట్లు అధికారులు గుర్తించారు. విద్యావంతులను లక్ష్యంగా చేసుకుని, విద్యా సంస్థలను రిక్రూట్‌మెంట్ కేంద్రాలుగా మార్చుకుని ఈ ముఠా దేశ భద్రతకు పెను ముప్పుగా పరిణమించింది. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని, మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## ఉదయం 9 గంటలకు ఒక బిగ్ న్యూస్ వింటారు

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముందుకెళుతున్న కూటమి ప్రభుత్వం, మరో కీలక ప్రకటనకు సిద్ధమైంది. రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా చేసిన ఓ పోస్ట్ ఇప్పుడు రాష్ట్ర రాజకీయ, పారిశ్రామిక వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. ఐదేళ్ల క్రితం రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన ఓ ప్రముఖ కంపెనీ తిరిగి రాబోతోందని ఆయన ప్రకటించారు.

"2019లో కొత్త ప్రాజెక్టులను నిలిపివేసిన ఒక కంపెనీ, రేపు తుపానులా ఆంధ్రప్రదేశ్‌కు తిరిగి వస్తోంది. పూర్తి వివరాల కోసం ఉదయం 9 గంటలకు వేచి ఉండండి!!" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. 'బిగ్ అన్ వీల్' అంటూ చేసిన ఈ పోస్టుకు చ%×అజవర్×అూ, చజప్త్రశీశింమాజూవవఎజప్త్రశీశింవూ% అనే హ్యాష్‌ట్యాగ్‌లను జతచేశారు. రాష్ట్రంలో పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తూ, పెట్టుబడులకు స్వర్గధామంగా ఏపీని తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని ఈ హ్యాష్‌ట్యాగ్‌లు ప్రతిబింబిస్తున్నాయి.కాగా, 2019లో రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత పలు కంపెనీలు తమ కార్యకలాపాలను నిలిపివేయడం లేదా ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లడం జరిగిందనే విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఆగిపోయిన ప్రాజెక్టులను పునఃప్రారంభించడం, కొత్త పెట్టుబడులను ఆకర్షించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది.ఈ నేపథ్యంలో, లోకేశ్ ప్రకటించిన ఆ సంస్థ ఏది? ఎంత పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టబోతోంది? అనే అంశాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సస్పెన్స్‌కు తెరపడాలంటే రేపు (గురువారం) ఉదయం 9 గంటల వరకు వేచి చూడాల్సిందే.

## మోదీ డిగ్రీ వివరాలపై స్పందించండి... ఢిల్లీ వర్సిటీకి హైకోర్టు నోటీసులు

ప్రధాని నరేంద్ర మోదీ బ్యాచిలర్ డిగ్రీ వివరాలకు సంబంధించిన వివాదంలో ఢిల్లీ హైకోర్టు బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో దాఖలైన అభ్యర్థనలపై తమ స్పందన, అభ్యంతరాలను తెలియజేసేందుకు ఢిల్లీ యూనివర్సిటీకి మూడు వారాల సమయం ఇచ్చింది. ప్రధాన న్యాయమూర్తి దేవేందర్ కుమార్ ఉపాధ్యాయ, జస్టిస్ తుషార్ రావులతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.ప్రధాని మోదీ డిగ్రీ వివరాలను వెల్లడించాలంటూ కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ) ఇచ్చిన ఉత్తర్వులను గత ఆగస్టులో సింగిల్ జడ్జి కొట్టివేశారు. ఆ తీర్పును సవాల్ చేస్తూ ఆర్టీఐ కార్యకర్త నీరజ్, ఆమ్ ఆద్మీ పార్టీ నేత సంజయ్ సింగ్, న్యాయవాది మొహమ్మద్ ఇర్షద్ సహా పలువురు నాలుగు వేర్వేరు అప్పీళ్లను దాఖలు చేశారు. ఈ అప్పీళ్లపై ధర్మాసనం విచారణ చేపట్టింది.

గత ఆగస్టు 25న సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పులో, ప్రధాని ప్రజా జీవితంలో ఉన్నందున ఆయన వ్యక్తిగత సమాచారాన్ని వెల్లడించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రజా ప్రయోజనాలకే ప్రాధాన్యత ఉంటుందని, సమాచారంతో సంచలనం సృష్టించడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఈ తీర్పునే పిటిషనర్లు ప్రస్తుతం డివిజన్ బెంచ్ ముందు సవాల్ చేశారు.వాస్తవానికి, ఆర్టీఐ కార్యకర్త నీరజ్ దరఖాస్తు మేరకు, 1978లో బీఏ ఉత్తీర్ణులైన విద్యార్థుల రికార్డులను పరిశీలించాలని సీఐసీ 2016 డిసెంబర్ 21న ఢిల్లీ యూనివర్సిటీని ఆదేశించింది. ప్రధాని మోదీ అదే సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేశారని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ యూనివర్సిటీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తున్నారు. కేసు తదుపరి విచారణను 2026 జనవరి 16వ తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది.

# 2029 నాటికి ప్రతి పేదవాడికి సొంతిల్లు

- మొదటి పేజి తరువాయి

గ్రామాల్లో సెంటున్నర స్థలం ఇచ్చి చేతులు దులుపుకున్నారని, అవి కూడా ఊరికి దూరంగా కొండలు, గుట్టల్లో ఇచ్చి చదును పేరుతో కోట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు. పేదలకు ఉచితంగా ఇవ్వాల్సిన ఇసుకను కూడా పందికొక్కుల్లా తిన్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**ప్రతి ఇంటి నుంచి పారిశ్రామికవేత్త రావాలి**

ప్రజలు ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. "ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలి. నిన్న కనిగిరిలో ఎంఎస్ఎంఈ పార్కులు ప్రారంభించాం. ప్రతి నియోజకవర్గంలోనూ వీటిని ఏర్పాటు చేసి మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం. రాష్ట్రంలో డ్వాక్రా మహిళలు రూ.50 వేల కోట్లు రుణాలు తీసుకుని బాధ్యతగా చెల్లిస్తున్నారు. దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నారు. వారికి అన్ని విధాలా శిక్షణ ఇప్పించి వ్యాపారవేత్తలుగా మారుస్తాం" అని భరోసా ఇచ్చారు.

**ముస్లింలకు అదనపు సాయం.. కీలక ప్రకటనలు**

గృహ నిర్మాణ లబ్ధిదారులకు చంద్రబాబు పలు వరాలు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం పట్టణాల్లో రూ.2.5 లక్షలు, గ్రామాల్లో రూ.2 లక్షలు ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం తరఫున బీసీ, ఎస్సీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు అదనంగా ఇస్తున్నామని గుర్తుచేశారు. ఇకపై బీసీలు, ఎస్సీలతో సమానంగా ముస్లిం మైనారిటీలకు కూడా గృహ నిర్మాణానికి రూ.50 వేలు అదనంగా అందిస్తామని ప్రకటించారు. దీనివల్ల ఆర్థిక స్థోమత లేక ఇళ్ల నిర్మాణాలు నిలిపివేసిన దాదాపు 6 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని, ప్రభుత్వానికి రూ.3,220 కోట్ల భారం పడుతుందని వివరించారు.

**ఆధునిక సౌకర్యాలతో ఇళ్లు.. భవిష్యత్ ప్రణాళిక**

భవిష్యత్తులో నిర్మించే ఇళ్లను ఆధునిక సౌకర్యాలతో అందిస్తామని చంద్రబాబు తెలిపారు. "ప్రతి ఇంటికీ సోలార్ విద్యుత్ ఏర్పాటు చేస్తాం. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా, బీసీలకు సబ్సిడీపై సోలార్ ప్యానెళ్లు అందిస్తాం. దీనివల్ల విద్యుత్ వినియోగదారులే ఉత్పత్తిదారులుగా మారతారు. ప్రతి ఇంటికీ ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తాం. నా తల్లి పడ్డ కష్టాలు చూసే దీపం పథకం పెట్టాను. ఇప్పుడు 'దీపం 2.0' కింద ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం" అని పేర్కొన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి నీరు అందిస్తామని, పులివెందులతో సహా రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ తాగునీరు ఇచ్చే బాధ్యత తమదని స్పష్టం చేశారు. ఉగాది నాటికి మరో 5.9 లక్షల గృహప్రవేశాలు చేయిస్తామని, ఇల్లు లేని అర్హులందరినీ గుర్తించి స్థలాలు కేటాయిస్తామని తెలిపారు. ఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహిస్తామని, పట్టణాల్లో అపార్ట్‌మెంట్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తప్పు చేశాను.. ఇకపై చేయను..

బెట్టింగ్ యాప్స్‌లు, గేమింగ్ యాప్స్‌లలో పెట్టుబడులు పెట్టి ఎంతోమంది యువత ఆర్థికంగా నష్టపోతున్నారని, దీనివల్ల వారి కుటుంబాలు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని నటుడు ప్రకాశ్ రాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసులో సిట్ ఎదుట విచారణకు హాజరైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 2016లో తాను ఒక యాప్‌న ప్రమోట్ చేశానని, అయితే ఆ యాప్ 2017లో బెట్టింగ్ యాప్‌గా రూపాంతరం చెందిందని ఆయన తెలిపారు.

వెంటనే తాను ఆ సంస్థతో ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు వెల్లడించారు. తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పు తప్పేనని ప్రకాశ్ రాజ్ అన్నారు. ఈ విషయంలో తాను క్షమాపణ కోరుతున్నానని ఆయన తెలిపారు. సిట్ అధికారులకు దీనికి సంబంధించిన పూర్తి వివరాలు, డాక్యుమెంట్స్, బ్యాంకు లావాదేవీలను అందజేసినట్లు ఆయన వెల్లడించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌ల

కారణంగా ఎంతోమంది నష్టపోయి, వారి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కష్టపడితేనే ఫలితం ఉంటుందని, కష్టపడితేనే డబ్బులు వస్తాయని కాబట్టి అందరూ కష్టపడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేసినందుకు తనను క్షమించాలని, భవిష్యత్తులో ఇలాంటి పొరపాటు జరగకుండా చూసుకుంటానని ఆయన అన్నారు.

## యువత కలల సాకారం కోసం కృషి చేయాలి

- మొదటి పేజి తరువాయి

వ్యవస్థగా మార్చేందుకు ఉన్నత విద్యను పునఃరూపకల్పన చేయడం' అనే థీమ్‌తో ఈ సదస్సును ఏర్పాటు చేశారని, అయితే తాను ఈ అంశంతో పూర్తిగా ఏకీభవించడం లేదని లోకేశ్ అన్నారు. "5 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం మనకు అత్యంత సమీపంలో ఉంది. దానిని మనం సులభంగానే చేరుకుంటాం. కానీ, అసలు ప్రశ్న 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎలా ఎదగాలన్నదే. మానవ వనరులు, మేధోసంపద లేకుండా ఇంతటి ఆర్థికవృద్ధి అసాధ్యం. ఈ మహోన్నత లక్ష్య సాధనలో మన ఉన్నత విద్యారంగమే వ్యూహాత్మక మూలస్తంభంలా పనిచేయాలి" అని ఆయన దిశానిర్దేశం చేశారు.

**నైపుణ్యాల కొరత అతిపెద్ద సవాలు**

ప్రస్తుతం మన దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు నైపుణ్యాల కొరత అని లోకేశ్ అన్నారు. ఆర్థిక సర్వే 2023-24 ప్రకారం మన గ్రాడ్యుయేట్లలో కేవలం 51 శాతం మాత్రమే ఉద్యోగాలకు అర్హులుగా ఉన్నారని, ఇది మన యువత మేధస్సు లోపం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. "మనం బోధించే అంశాలకు, పరిశ్రమల అవసరాలకు మధ్య ఉన్న అసమతుల్యతే దీనికి ప్రధాన కారణం. మన విద్యాసంస్థల్లో 3-4 ఏళ్ల కోర్సులు పూర్తి చేసినా యువతకు ఉద్యోగాలు రావడం లేదు. కానీ, హైదరాబాద్ అమీర్‌పేటలోని కోచింగ్ సెంటర్లు కేవలం 3-4 నెలల శిక్షణతోనే వారికి అవకాశాలు కల్పిస్తున్నాయి. ఈ అంతరాన్ని పూడ్చడానికే ఉన్నత విద్యలో ప్రాథమిక మార్పులు రావాలి. డిగ్రీలతో పాటు క్రియాశీల నైపుణ్యాలపై దృష్టి సారించాలి" అని లోకేశ్ పిలుపునిచ్చారు.భారత జనాభాలో 54 శాతం మంది 25 ఏళ్లలోపు వారేనని, ఇది మనకు డెమోగ్రాఫిక్ డివిడెండ్ అని ఆయన గుర్తుచేశారు. అయితే, దక్షిణ కొరియాలో 96 శాతం, జపాన్‌లో 80 శాతం, జర్మనీలో 75 శాతం మందికి నైపుణ్య శిక్షణ ఉండగా, మన దేశంలో అది కేవలం 34.7 శాతం మాత్రమేనని ఆవేదన వ్యక్తం చేశారు. యువతను పరిశ్రమలకు అవసరమైన ప్రతిభావంతులుగా తీర్చిదిద్దినప్పుడే వారు దేశానికి నిజమైన ఆస్తిగా మారతారని అన్నారు.

**'స్కిల్ సెన్సస్'తో అంతరానికి చెక్**

ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్యాల అంతరాన్ని (స్కిల్ గ్యాప్) భర్తీ చేసేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో తమ ప్రభుత్వం 'స్కిల్ సెన్సస్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని లోకేశ్ వెల్లడించారు. "16 నెలల క్రితం ఏర్పడిన మా ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని నా సొంత నియోజకవర్గం మంగళగిరి నుంచే ప్రారంభించింది. దీని ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడి నైపుణ్యాలను అంచనా వేసి, లోటుపాట్లను గుర్తిస్తాం. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి పరిశ్రమలకు సిద్ధం చేయడమే దీని లక్ష్యం. దీనికి అనుబంధంగా 'నైపుణ్యం పోర్టల్' అనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను కూడా త్వరలో ప్రారంభిస్తాం" అని తెలిపారు.

**స్వర్ణాంధ్ర లక్ష్యంతో ముందుకు**

ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా, తాము 'విజన్-2047: స్వర్ణ ఆంధ్ర' డాక్యుమెంట్‌తో ముందుకు సాగుతున్నామని లోకేశ్ ప్రకటించారు. "2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను

2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడం మా లక్ష్యం. 2029 నాటికి ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడమే మా ధ్యేయం. ఇప్పటికే గత 17 నెలల్లో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించాం. త్వరలో జరగబోయే సదస్సులో మరో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రానున్నాయి. రాష్ట్రాలు బలంగా ఉంటేనే దేశం బలోపేతమవుతుంది" అని అన్నారు.

## డబ్బు కోసమే చంద్రబాబు కుట్ర.. మెడికల్ కాలేజీల భూములు రూ.100కే అమ్మకం

ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసేందుకు చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని, లక్షల కోట్ల రూపాయల విలువైన భూములను కేవలం వంద రూపాయలకే కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.చిత్తూరు జిల్లా పుంగనూరులో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "50 ఎకరాల మెడికల్ కాలేజీ భూముల ద్వారా రాష్ట్రానికి లక్షల కోట్ల ఆదాయం వస్తుంది. పేద విద్యార్థులు డాక్టర్లు అయ్యేందుకు అవకాశం లభిస్తుంది. కానీ, కాలేజీలను ప్రైవేటుపరం చేయడం వల్ల రాష్ట్రం సుమారు 2150 మెడికల్ సీట్లను కోల్పోతుంది" అని ఆవేదన వ్యక్తం చేశారు.

పులివెందులలో 50 సీట్లతో మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తయినా, చంద్రబాబు అడ్డుపడి నేషనల్ మెడికల్ కౌన్సిల్‌కు లేఖ రాశారని పెద్దిరెడ్డి మండిపడ్డారు. గతంలో వైఎస్ జగన్ 'నాడు%-%నేడు' కింద ఆసుపత్రులు, పాఠశాలల అభివృద్ధికి వేల కోట్లు ఖర్చు చేస్తే, ఇప్పుడు అవన్నీ మూలన పడ్డాయని అన్నారు."రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటైతే ఏటా 4500 సీట్లు అదనంగా వస్తాయి. ఐదేళ్లలో 30 నుంచి 40 వేల మంది వైద్య విద్యను అభ్యసించే అవకాశం ఉంటుంది. ఇంతటి ప్రయోజనాన్ని దెబ్బతీస్తూ, కేవలం డబ్బు ఆశతోనే చంద్రబాబు, ఆయన కుటుంబసభ్యులు, మంత్రులు ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారు" అని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపించారు.

## భూటాన్ నుంచి నేరుగా ఆసుపత్రికి ప్రధాని మోదీ... ఎర్రకోట పేలుడు బాధితులకు పరామర్శ

- మొదటి పేజి తరువాయి

లోక్‌నాయక్ జై ప్రకాశ్ నారాయణ్ ఆసుపత్రికి వెళ్లారు. ఎర్రకోట వద్ద జరిగిన కారు బాంబు పేలుడులో గాయపడి అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు.రెండు రోజుల భూటాన్ పర్యటన అనంతరం మధ్యాహ్నం ఢిల్లీకి చేరుకున్న ప్రధాని, ఆసుపత్రిలో బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఘటనకు సంబంధించిన వివరాలను, బాధితులకు అందుతున్న వైద్యాన్ని గురించి వైద్యులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు.అంతకుముందు భూటాన్ పర్యటనలో ఉండగానే ప్రధాని మోదీ ఢిల్లీ పేలుడు ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. "ఢిల్లీలో ఒక విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఆప్తులను కోల్పోయిన కుటుంబాల బాధను నేను అర్థం చేసుకోగలను. ఎంతో భారమైన హృదయంతో ఇక్కడికి వచ్చాను. ఈ దుఃఖ సమయంలో దేశం మొత్తం బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుంది. మన ఏజెన్సీలు ఈ ఘటనపై సమగ్రంగా దర్యాప్తు చేస్తాయి. బాధ్యులైన వారందరినీ చట్టం ముందు నిలబెడతాం" అని భూటాన్ రాజధాని థింపులో ప్రధాని వ్యాఖ్యానించారు.దర్యాప్తు ముమ్మరం చేసిన ఎన్‌ఐఏమరోవైపు, ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన ఈ పేలుడు ఘటన దర్యాప్తును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ముమ్మరం చేసింది. కేసు విచారణ కోసం 10 మంది అధికారులతో కూడిన ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఎన్ఐఏ ఏడీజీ విజయ్ సఖారే నేతృత్వంలోని ఈ బృందంలో ఒక ఐజీ, ఇద్దరు డీఐజీలు, ముగ్గురు ఎస్పీలు, మిగిలిన వారు డీఎస్పీ స్థాయి అధికారులు ఉన్నారని అధికార వర్గాలు బుధవారం తెలిపాయి. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ మంగళవారం ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను ఎన్ఐఏకి అప్పగించిన విషయం తెలిసిందే. కేంద్ర హోంమంత్రి అమిత్ షా మంగళవారం ఉన్నతస్థాయి భద్రతాధికారులతో సమావేశమై దర్యాప్తు పురోగతిని సమీక్షించారు.

కుట్ర వెనుక ఉన్న సూత్రధారులను వీలైనంత త్వరగా పట్టుకోవాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. "దోషులను పట్టుకోవడంలో ఏ ఒక్క అంశాన్నీ విడిచిపెట్టం" అని ఆయన స్పష్టం చేశారు. ఎన్ఐఏ, ఐబీ, ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ కలిసికట్టుగా పనిచేయాలని ఆదేశించారు.ఇది గరిష్ఠ నష్టం కలిగించే లక్ష్యంతో జరిపిన ఆత్మాహుతి దాడి అయి ఉండవచ్చని దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. వెయ్యికి పైగా సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నామని, సోషల్ మీడియా కార్యకలాపాలను కూడా పర్యవేక్షిస్తున్నామని ఢిల్లీ పోలీసు వర్గాలు తెలిపాయి. పేలుడు జరిగిన ప్రాంతంలోని మొబైల్ ఫోన్ డంప్ డేటాను సేకరించి విశ్లేషిస్తున్నారు.ఈ ఘటన నేపథ్యంలో ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బీహార్, ముంబై నగరాల్లో హై అలర్ట్ ప్రకటించారు. రద్దీగా ఉండే ప్రాంతాలు, ప్రార్థనా స్థలాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు.

### గుంటూరులో ఉద్రిక్తత... పోలీసులతో

## అంబటి రాంబాబు వాగ్వాదం

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తున్నారంటూ వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసనల్లో భాగంగా గుంటూరులో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. మాజీ మంత్రి అంబటి రాంబాబు నేతృత్వంలో తలపెట్టిన ర్యాలీని పోలీసులు అడ్డుకోవడంతో ఆయనకు, స్థానిక సీఐకి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. పోలీసుల తీరును నిరసిస్తూ వైసీపీ శ్రేణులు ఆందోళనకు దిగాయి.వైసీపీ ఇచ్చిన పిలుపు మేరకు, బుధవారం నాడు అంబటి రాంబాబు గుంటూరులోని తన నివాసం నుంచి ర్యాలీ ప్రారంభించారు. స్వామి థియేటర్ వద్దకు చేరుకోగానే, పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి ర్యాలీని నిలువరించారు. ఈ క్రమంలో అంబటి రాంబాబుకు, పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లుకు మధ్య మాటామాటా పెరిగింది. సీఐ తనతో దురుసుగా ప్రవర్తిస్తూ, వేలు చూపిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేశారని అంబటి ఆరోపించారు. గతంలో కూడా ఇదే అధికారి తన పట్ల ఇలాగే ప్రవర్తించారని ఆయన పేర్కొన్నారు.

**లోకేశ్ కోసమే పోలీసులు ఓవరాక్షన్: అంబటి**

ఈ ఘటన అనంతరం అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం, పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "మేం 17 మెడికల్ కాలేజీల నిర్మాణం ప్రారంభిస్తే.. ఈ ప్రభుత్వం వాటిని పీపీపీ పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి పేదలకు విద్యను దూరం చేస్తోంది. దీనికి వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించి ఉద్యమిస్తుంటే పోలీసులు అడ్డుకుంటున్నారు. చంద్రబాబు, కూటమి ప్రభుత్వం బడాబాబులకు కాలేజీలను కట్టబెట్టి లోకేశ్ జేబులు నింపుతున్నారు" అని అంబటి ఆరోపించారు.శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. "లోకేశ్ మెప్పు పొందేందుకే కొందరు పోలీసులు ఇలా ఓవరాక్షన్ చేస్తున్నారు. వారు పోలీస్ భాష మాట్లాడితే, మాకు ఆ భాష రాదా? పట్టాభిపురం సీఐ వెంకటేశ్వర్లు... లోకేశ్ బంధువు. అందుకే రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ ర్యాలీని అడ్డుకున్నారు. మమ్మల్ని అణిచివేయాలని, లోపల వేయాలని చూస్తున్నారు. మేం దేనికైనా సిద్ధం" అని హెచ్చరించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపే వరకు తమ ఉద్యమం ఆగదని అంబటి రాంబాబు స్పష్టం చేశారు. ఈ ఘటనతో గుంటూరులో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.

## దేశంలోని ఆరు ఎయిర్ పోర్టులకు బాంబు బెదిరింపులు.. రంగంలోకి బాంబు స్క్వాడ్స్

- మొదటి పేజి తరువాయి

వ్యక్తులు బాంబు బెదిరింపు మెయిళ్లు పంపించారు. దేశ రాజధాని ఢిల్లీ, కోల్‌కతా, తిరువనంతపురం నుంచి నడుస్తున్న పలు విమానాల్లో బాంబు అమర్చినట్లు బెదిరింపులు వచ్చాయి. అప్రమత్తమైన ఎయిర్‌లైన్స్ అధికారులు సంబంధిత విమానాశ్రయ అధికారులను అప్రమత్తం చేశారు.

కోల్‌కతా నుంచి ముంబైకి వెళుతున్న ఇండిగో విమానంలో బాంబు పెట్టినట్లు బెదిరింపు రావడంతో, ఆ విమానంలోని 186 మంది ప్రయాణికులను కిందకు దించి, విమానాన్ని ఐసోలేషన్ బేకు తరలించారు. ఢిల్లీ, తిరువనంతపురం విమానాశ్రయాల్లో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు. బాంబు స్క్వాడ్ బృందాలతో ఇండిగో విమానాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## ఉగ్రవాదం మన ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేదు..

- మొదటి పేజి తరువాయి

ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కష్టకాలంలో భారత్‌కు, ప్రధాని నరేంద్ర మోదీకి తమ దేశం అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. బుధవారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా నెతన్యాహు స్పందించారు. "ప్రియ మిత్రుడు నరేంద్ర మోదీకి, ధైర్యవంతులైన భారత ప్రజలకు.. నేను, నా భార్య సారా, ఇజ్రాయెల్ ప్రజల తరఫున బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము. ఈ దుఃఖ సమయంలో ఇజ్రాయెల్ మీకు అండగా నిలుస్తుంది" అని వివరించారు. భారత్, ఇజ్రాయెల్ ప్రాచీన నాగరికతలకు నిదర్శనాలని, శాశ్వత సత్యాలపై నిలబడినవని ఆయన పేర్కొన్నారు. "ఉగ్రవాదం మన నగరాలపై దాడి చేయగలదేమో కానీ, మన ఆత్మలను ఎప్పటికీ కదిలించలేదు. మన దేశాల వెలుగు.. శత్రువుల చీకటిని మించి ప్రకాశిస్తుంది" అని నెతన్యాహు తన సందేశంలో ఉద్ఘాటించారు.ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియాన్ సార్ కూడా ఈ దాడిని ఖండించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ, ఉగ్రవాదంపై పోరాటంలో భారత్‌కు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# విద్యతో పాటు నైపుణ్య శిక్షణ - భవిష్యత్‌కు బలమైన పునాది



కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 12**
జిల్లా స్థాయిలో యువత కు నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగావకాశాల విస్తరణ దిశగా సమగ్ర చర్యలు చేపడుతున్నామని, అందులో భాగంగా మేధో మధనం సమావేశం నిర్వహించామని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన బ్రెయిన్ స్టార్మింగ్ సెషన్ లో ఉపకులపతి ఎస్. ప్రసన్న, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి. మునిరత్నం నాయుడు, నైపుణ్య శిక్షణ, వికాస, ఇంటర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు, పాఠశాల విద్యాశాఖాధికారి, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు. కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లా డుతూ అకాడమిక్ విద్యతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ కలిపి అమలు చేసినప్పుడే యువతకు ఉద్యోగావకాశాలు పెరుగు తాయని తెలిపారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఒక స్కిల్ హబ్ ఏర్పాటు జరుగుతోందని, వీటి ద్వారా నిరుద్యోగ యువత కు శిక్షణ తరగతులు నిర్వహించి వారిలో నైపుణ్యం పెంచే విధంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. డిగ్రీ, పీజీ విద్యార్థులకు సాంకేతిక, భాషా, అకౌంటింగ్, టూరిజం, మొబైల్ యాప్ డెవలప్‌మెంట్, నర్సరీ మేనేజ్‌మెంట్ వంటి శిక్షణలు అందించే చొరవ చూపాలని పేర్కొన్నారు. రాజమహేంద్రవరం కేంద్రంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ స్థాపించబడిందని, దీని ద్వారా "ఇంటికొక పారిశ్రామికవేత్త లక్ష్యంతో ఐదు జిల్లాల యువతకు స్టార్టప్స్ ద్వారా ఆర్థిక, సాంకేతిక సహకారం అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 88 కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నామని వివరించారు."యువత కు అవసరమైన శిక్షణ అందిస్తే స్థానికంగా మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించవచ్చు" అని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. సి ఎస్ ఆర్ విధానం లో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే క్రమంలో ఆయా కార్పొరేట్ సంస్థలతో సమన్వయం చేసుకోవాలన్నారు.

**సృజనాత్మకత అకాడమిక్ పద్ధతులు - వీసీ ఎస్. ప్రసన్న**
నన్నయ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి ఎస్. ప్రసన్న మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించే శిక్షణా పద్ధతులు ప్రారంభించామని తెలిపారు. కొబ్బరి, పూల వ్యర్థాల వినియోగం, సైబర్ అవగాహన, మహిళ సాధికారత, కంప్యూటర్ అకౌంటింగ్, ఇంగ్లిష్ లాంగ్వేజ్ సెంటర్ అభివృద్ధి, ఇండియన్ హెరిటేజ్ వంటి అంశాలను శిక్షణలో చేర్చినట్లు పేర్కొన్నారు. కళాశాల స్థాయిలో టూరిజం, సాంప్రదాయ కళలు, సైబర్ అవగాహన, వనరుల సమర్థ వినియోగం వంటి అంశాల్లో శిక్షణ ఇవ్వడం ద్వారా విద్యార్థులు ఉపాధి అవకాశాలను సులభంగా పొందగలరని అభిప్రాయపడ్డారు.
ఈ సందర్భంగా గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ రామచంద్ర రావు మాట్లాడుతూ ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల్లోనూ నైపుణ్య శిక్షణలను తప్పనిసరి చేయాలని సూచిం చారు. ఇందుకు సంబంధించిన స్కిల్ డెవలప్మెంట్, వికాస్ ఆధ్వర్యంలో సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని కోరారు. ఈ సమావేశంలో సంబంధించిన సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# అంగరంగ వైభవంగాగుల్లేటివాడలో గృహాప్రవేశాలు

**-టిడిపి మండలఅధ్యక్షులు బొర్రానరేష్,కుమార్,**
**-సొసైటీ అధ్యక్షులు గొందిచంద్రయ్య**
**-జనసేనపార్టీ అధ్యక్షులుఎం.సాయికృష్ణ**
**-మండలకూటమి పార్టీల నాయకులు**



**వి.ఆర్.పురం పెన్.పవర్.నవంబర్.12**
రాష్ట్రవ్యాప్తంగా గృహాప్రవేశాలకార్యక్రమానికి,రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారంచుట్టిందని,కూటమినాయకులు బొర్రానరేష్, కుమార్,సొసైటీ చైర్మన్,గొంది చంద్రయ్య, జనసేనపార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, స్పష్టంచేశారు. బుధవారం,స్థానిక సర్పంచ్ బంధంరాధ, ఎం.పి.పి,కారం లక్ష్మీ,మంలతహసీల్దార్,సరస్వతి, టెంకాయకొట్టి,రిబ్బన్ కట్,చేసి లాంఛనంగాగృహా ప్రవేశాలు చేశారు.ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమానికి,అభివృద్ధికి, కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుఅడుగులో ఉంటుందని చెప్పారు.ఇచ్చినమాట ప్రకారంరాష్ట్ర వ్యాప్తంగా గృహా ప్రవేశాలు కార్తీకమాసం వేళపండుగ వాతావరణంలో జరుగుతున్నాయని,తెలిపా రు.ఇచ్చిన ప్రతీ హామీలను నెరవేరుస్తామని, అంతకు మించి అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఎవరూఊహించని రీతిలో పోలవరం నిర్వాసితులకు డబ్బులు పడుతున్నా యని,ఇదికథా కూటమి ప్రభుత్వంపనితీరని,ఎవ్వరూ అంచనాలకు అందని అభివృద్ధి కూటమి ప్రభుత్వం చేస్తుందని,తెలిపా రు.అన్నవరం డైవర్షన్ రహాదారి నిర్మాణం చకచకా పనులు సాగుతున్నాయని,చెప్పారు. ఈగృహా ప్రవేశాలు కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు,మాజీ జడ్పీ.టి.సి ముత్యాలరామారావు, మాజీ సొసైటీ చైర్మన్ ముత్యాల చంద్రశేఖర్,యూత్ నాయకులు ముత్యాల సిద్దార్థ,(సిద్దు) జనసేన పార్టీ నాయకులు అంజన్ రావు,బి.జె.పి,పార్టీ నాయకులు ముత్యాలరాంబాబు, సి.పి.ఎం,పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, మండల కమిటీ సభ్యులు పోడియం శ్రీరామూర్తి,సోయం చిన్నబాబు,వి.ఆర్.ఓ, వినోద్,వి.ఆర్.ఓ,సుబ్బారావు,హౌసింగ్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## కాకినాడ సిటీ టీడీపీ
# కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం

ప్రజాసేవా భావంతో ముందుకు సాగాలని వనమాడి కొండబాబు పిలుపు




**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 12:**తెలుగుదేశం పార్టీ ఆశయాలకు, పవిత్ర లక్ష్యాలకు, ప్రజాసేవ భావంతో క్రమశిక్షణతో ముందుకు సాగాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పిలుపునిచ్చారు. కాకినాడ సూర్య కళామందిరంలో బుధవారం నిర్వహించిన టౌన్, క్లస్టర్, యూనిట్, డివిజన్, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ు "తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను కాపాడడం ప్రతి కార్యకర్త బాధ్యత. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, పార్టీ భవిష్యత్తు కోసం అంకిత భావంతో పనిచేయాలి. పార్టీ బలం కార్యకర్తలే. కష్టసుఖాలను లెక్కచేయకుండా శ్రమించిన వారిని పార్టీ గౌరవిస్తుంది" అన్నారు.
శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కమిటీల ప్రమాణ స్వీకారోత్సవాలు నిర్వహించడం పార్టీ బలానికి నిదర్శనమని, నిస్వార్థ సేవతో పని చేసే ఏకైక పార్టీ తెలుగుదేశమని పేర్కొన్నారు.నియోజకవర్గ పరిశీలకుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కాకినాడ సిటీలో పండగ వాతావరణంలో కార్యక్రమం జరుగుతుండడం సంతోషకరమని, ప్రతి కార్యకర్త పార్టీ విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, నృసింహదేవర విశ్వనాథం, గ్రంధి నారాయణరావు, కొండమూడి సత్యనారాయణ, గదుల సాయిబాబా, వనమాడి మోహన వర్మ, మల్లిపూడి నాగదీపిక, అంబటి చిన్నా, తుమ్మల సునీత రమేష్, పంతాడి రాజు, ఒమ్మి బాలాజీ, ఎస్ కె రహీమ్, పలివెల రవి, చింతలపూడి రవి, అమన్ జైన్, బోనేపల్లి శ్రీనివాస్, పల్లా సురేష్, బంగారు సూర్యావతి, గుజ్జు దుర్గ, కలగా సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు నిరసనగా సంతకాల సేకరణ.



**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 12:** మండల పరిధి ఎర్రవరం సర్పంచ్ బిశెట్టి అప్పలరాజు ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిరసిస్తూ బుధవారం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ కు వ్యతిరేక నిరసనలోభాగంగా కోటి సంతకాల సేకరణచేపడుతున్నామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుల్లంపూడి గంగాధర్, బుద్ద నానాజీ, నీరుకొండ అర్జునరావు,బర్రె బాబురావు, బీసెట్టి ప్రసాద్, బర్రె బాలాజీ, వెద్దుల నానాజీ, ప్రజలు సంతకాల సేకరణ ఉద్యమంలో పాల్గొన్నారు.

## గాదరాడ పంచాయతీ నిధులు
# దుర్వినియోగం..

విచారణ చేపట్టాలని గ్రామ ప్రజలు డిమాండ్..
తెలుగు జనతా పార్టీ వ్యవస్థాపకులు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు డిమాండ్..



**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 12:** కోరుకొండ మండలం గాదరాడ గ్రామ పంచాయితీలో గత కొన్ని నెలలుగా పంచాయతీ నిధులు దుర్వినియోగం జరిగిందని వీటిపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన తగిన చర్యలు తీసుకోవడం లేదని గ్రామానికి చెందిన యువజన నాయకుడు పిల్లి త్రిమూర్తులు,తెలుగు జనతా పార్టీ వ్యవస్థాపకులు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు కొంతమంది స్థానిక నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పంచాయతీ అధికారులు ప్రజాప్రతినిధులపై ఆగ్రహావేషాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీలో జరిగిన అవకతవకలు నిధుల దుర్వినియోగం తదితర ఎనిమిది అంశాలపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం పదిన్నర గంటలకు డిఎల్పిఓ విచారణకు వస్తున్నారని సమాచారం ఇచ్చి అర్ధాంతరంగా కార్యక్రమాన్ని వాయిదా వేశారని ఇది ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పెద్దింశెట్టి వెంకటేశులు, పిల్లి త్రిమూర్తులు, వనం గంగాధర్, దేవన రాంబాబు, వనం సత్తిబాబు, వడ్డాది వరలక్ష్మి, మేడిశెట్టి త్రిమూర్తులు, ఆరుబోలు చిన్నబాబు,చిర్ల శివ సుబ్రహ్మణ్యం రమణ, పాలం రామారావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్ టి పి ప్లాంట్ వద్ద మున్సిపల్ మేజర్ డ్రైన్ బఫర్ స్థలంలో అక్రమ నిర్మాణం

పట్టించుకోని కార్పొరేషన్ అధికారులు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 12**
నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కార్పొరేషన్ చెందిన స్థలాలను, ఆక్రమించుకున్న సంఘటనలు చోటుచేసుకుంటున్న స్పందించిన కార్పొరేషన్ అధికారులు చివరకు డ్రైనేజీలను సైతం ఆక్రమించుకొని భవన నిర్మాణలు చేస్తున్న కనీసం వాటి వైపు కన్నెత్తి చూడడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన చెందుతున్నారు. నగరంలోని 50 శాతం పైగా మురుకు నీరు ను నల్లా చానల్ నుంచి తూర్పు రైల్వే స్టేషన్ ఆవ వాంబే కాలనీ వద్ద ఉన్న ఎస్టిపి ప్లాంటుకు చేర్చిస్తున్న మేజర్ డ్రైన్ ఇటీవల కాలంలో ఆక్రమణల చెరలో చిక్కుకుంటుంది. డ్రైన్ లోని శిల్టును తొలగించడానికి, ఉపయోగించే ట్రాక్టర్లు , జెసిబి లు రాకపోకలకు , పారిశుధ్య కార్మికులు కార్యకలాపాలకు ప్రభుత్వ నిబంధన ల ప్రకారం ప్రతి డ్రైన్ కు ఇరువైపులా ఐదు మీటర్లు మేర
బఫర్ జోన్ ఆక్రమణలకు గురవుతోంది. తాజాగా 100 అడుగుల రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన వంతెన వద్ద మేజర్ డైన్ రిటైనింగ్ గోడను చేర్చి ఎటువంటి సెట్ బ్యాక్ లు వదలకుండా నిర్మాణం చోటు చేసుకుంటుంది. ఈ అక్రమ నిర్మాణం వల్ల భవిష్యత్తులో మేజర్ డ్రైన్ లో సిల్ట్ తీయడానికి కార్పొరేషన్ వాహనాలు, పారిశుధ్య కార్మికులు రాకపోకలకు వీలుపడే అవకాశం లేదని స్టానికులు అంటున్నారు.



ఈ అక్రమ నిర్మాణం పై మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా, టౌన్ ప్లానింగ్ విభాగం, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగాలు తమది కాదంటే తమది కాదని పరస్పరం తప్పించుకోవడం బట్టి రెండు విభాగాల మధ్య సమన్వయం లేదని తెలుస్తుందని స్థానికులు అంటున్నారు. కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా, బాధ్యతారాహిత్యం అదునుగా అక్రమణదారులు చేలారేగి మేజర్ డ్రైన్ వెంబడి అక్రమ నిర్మాణలు కొనసాగినట్లయితే డ్రైన్ నుంచి సిల్ట్ తొలగించడం కష్టంగా మారుతుందని కొంతమంది పారిశుధ్య కార్మికులు వాపోతున్నారు. రానున్న గోదావరి పుష్కరాల దృష్ట్యా ఈ 100 అడుగుల రోడ్డు కీలకంగా మారనున్న తరుణంలో రోడ్లకు, డ్రైనేజీలకు ఇరువైపులా పెరిగిన ఆక్రమణలు తొలగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని నగర ప్రజలు ,ప్రజా సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ దిశగా కార్పొరేషన్ అధికారులు దృష్టి పెట్టాలని నగర ప్రజలు కోరుతున్నారు

## కాజులూరు హైస్కూల్ ఆకస్మిక తనిఖీ -సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేసిన వాసంశెట్టి సత్యం





**కాజులూరు, పెన్ పవర్,నవంబర్ 12:**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం బుధవారం కాజులూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. ముందుగా వంటశాలను సందర్శించి పరిశుభ్రత పరిస్థితులను గమనించిన ఆయన, తరువాత విద్యార్థులతో ముచ్చటించి ు "భోజనం బాగుందా? తల్లికి వందనం పథకం అందిందా?" అని అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు అందరూ భోజనం రుచిగా ఉందని, సౌకర్యాలు బాగున్నాయని తెలిపారు.తరువాత కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడిన వాసంశెట్టి సత్యం, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మార్ని విష్ణుమూర్తి వద్ద నుంచి విద్యార్థుల సంఖ్య, బోధన పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం 546 మంది విద్యార్థులు హైస్కూల్‌లో చదువుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ు "కూటమి ప్రభుత్వం విద్యార్థుల అభ్యాసానికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తోంది. వాటిని సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలి. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి" అని సూచించారు. హైస్కూల్ పరిశీలనపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఈఓ కె.వి.వి. సత్యనారాయణ, మండల విద్యాశాఖ అధికారులు ఎస్. డేవిడ్, పి. జాన్, కూటమి నాయకులు మంజేరు ఎంపీటీసీ గండి మణికంఠ,దడాల నాగార్జున,మంజేరు సొసైటీ అధ్యక్షులు గండి ధనరాజు,హైస్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ న్యుమోనియా దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు

**ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన కాకినాడ ఐడిఏ**



**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 12:** ప్రపంచ న్యుమోనియా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడ ఐడిఏ (ఇండియన్ డెంటల్ అసోసియేషన్) ఆధ్వర్యంలో స్థానిక సాయి చెస్ట్ ఆసుపత్రిలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఊపిరితిత్తుల నిపుణులు డాక్టర్ శేషగిరిరావు న్యుమోనియా వ్యాధి లక్షణాలు, నివారణా చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం స్వాసకోశ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అద్దాల మాట్లాడుతూ, "ప్రతి సంవత్సరం నవంబర్ 12న ప్రపంచ న్యుమోనియా దినోత్సవాన్ని జరుపుకుంటాం. ఈ సందర్భంగా ప్రజల్లో న్యుమోనియా గురించి అవగాహన పెంపొందించడం, నివారణ చర్యలపై చైతన్యం కల్పించడం ప్రధాన ఉద్దేశ్యం" అని తెలిపారు.అలాగే, టీకాలు వేయించుకోవడం, చేతులను సబ్బుతో కడుక్కోవడం, పోషకాహారం తీసుకోవడం, పొగతాగడం మానేయడం వంటి చర్యలు న్యుమోనియాను నివారించడంలో కీలకమని సూచించారు.డాక్టర్ శేషగిరిరావు మాట్లాడుతూ, "న్యుమోనియా అనేది ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్. ఇది గాలి సంచులను ద్రవం లేదా చీముతో నింపి శ్వాసలో ఇబ్బంది కలిగిస్తుంది. కఫం, జ్వరం, ఛాతినొప్పి, అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి" అని వివరించారు."5 సంవత్సరాల లోపు పిల్లలు, 60 ఏళ్లు పైబడిన వృద్ధులు, ఆస్తమా, మధుమేహం, గుండెజబ్బులు ఉన్నవారికి ఈ వ్యాధి ప్రమాదం ఎక్కువ" అని చెప్పారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీవల్లి, డాక్టర్ యేరూష, ఇతర ఐడిఏ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## రమణయ్యపేట మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంఈవో సుబ్బారావు

**విద్యార్థులకు ప్రోత్సాహం, ఉపాధ్యాయుల సేవలకు ప్రశంసలు**



**కాకినాడ రూరల్ , పెన్ పవర్ నవంబర్ 12:**రమణయ్యపేట 1వ డివిజన్‌లోని నగరపాలక ప్రాథమిక పాఠశాలను బుధవారం ఉదయం మండల విద్యాశాఖ అధికారి టి.జి. సుబ్బారావు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, "ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా నేర్చుకోవాలి, తరచుగా పాఠశాలకు హాజరుకావాలి, ప్రశ్నలకు భయపడకుండా జవాబులు చెప్పాలి" అని సూచించారు.గత దశాబ్ద కాలంగా ఈ పాఠశాల మంచి పేరు ప్రఖ్యాతలు పొందిందని, ఆ కీర్తిని నిలబెట్టడంలో ప్రధానోపాధ్యా యులు సి.హెచ్. సుబ్బారావు మరియు సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన ప్రశంసించారు.తరువాత ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి "విద్యార్థుల నైపుణ్యాలను గుర్తించి వారిలో ఉన్న వెనుకబాటుతనాన్ని తొలగించేలా బోధన విధానాలు అవలంబించాలి" అని సూచించారు.పరీక్షల నిర్వహణ, బోధన పద్ధతులను సమీక్షించిన అనంతరం, మధ్యాహ్నం కాంప్లెక్స్ హెచ్ఎం ఎం. సత్యలక్ష్మి పాఠశాలను సందర్శించారు. అక్కడ విద్యార్థుల ప్రగతిని పరిశీలించి, నిర్వహిస్తున్న విద్యా కార్యక్రమాలను ఆమె ప్రశంసించారు.

## ర్యాలి అయ్యప్ప స్వామి ఆలయంలో లక్షపత్రి పూజ వైభవం

**భక్తుల సహకారంతో గణపతి హోమం, రుద్రాభిషేకం, సహస్ర జ్యోతిర్లింగార్చన**





**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 12** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా విశిష్ట పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు రఘు ఆధ్వర్యంలో గణపతి హోమం, ఏకాదశి రుద్రాభిషేకం, లక్షపత్రి పూజ, సహస్ర జ్యోతిర్లింగార్చన వంటి పూజా కార్యక్రమాలు వైభవంగా సాగాయి.ఈ సందర్భంగా ర్యాలి పరిసర ప్రాంతాల నుంచి వందలాది మంది అయ్యప్ప మాలధారులు, భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో వాడపల్లి జనార్ధనాచార్యులు, వాడపల్లి మధుసూదనాచార్యులు తదితరులు పాల్గొన్నారు. భక్తుల నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

## వెహికల్ యార్డ్‌ను సందర్శించిన ఇన్‌చార్జ్ కమిషనర్ కేటీ సుధాకర్


**పారిశుద్ధ్య వాహనాల మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**



**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 12:** కాకినాడ నగరపాలక సంస్థ వెహికల్ యార్డ్‌ను ఇన్‌చార్జ్ కమిషనర్ కేటీ సుధాకర్ బుధవారం ఉదయం సందర్శించారు. నగరంలో విస్తృత పర్యటన నిర్వహించిన సందర్భంగా ఆయన పారిశుద్ధ్య నిర్వహణ పనుల స్థితిని సమీక్షించారు.పర్యటనలో పాల్గొన్న శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు పారిశుద్ధ్య వాహనాలు పెద్ద సంఖ్యలో మరమ్మతులకు గురైనట్లు ఇన్‌చార్జ్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆయన వెహికల్ యార్డ్‌కి వెళ్లి వాహనాల స్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు.ఎన్ని వాహనాలు మరమ్మతులో ఉన్నాయో, వాటి పనులు ఎప్పటికి పూర్తవుతాయో వివరాలను సంబంధిత ఇంజినీరింగ్ అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. మరమ్మతు పనులను వేగవంతంగా పూర్తి చేసి వాహనాలను సేవలోకి తీసుకురావాలని కమిషనర్ ఆదేశించారు.ఈ సందర్శనలో హెల్త్ ఆఫీసర్ డా. పృథ్వీ చరణ్, శానిటేషన్ సూపర్వైజర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలి ఆలయంలో విశిష్ట పూజా కార్యక్రమాలు

* భక్తుల విరాళాలతో అన్నదాన పథకానికి నిధులు







**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 12:**,ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయంలో బుధవారం విశిష్ట పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఆలయ అర్చకులు వాడపల్లి సీతారామ చార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ నిత్య అన్నదాన పథకానికి భక్తులు విరాళాలు సమర్పించారు.

హైదరాబాద్ వాస్తవ్యులు గొల్లపూడి మారుతీ పట్టాభిరామారావు–శైలజ దంపతులు రూ. 50,116,

మగటపల్లి వాస్తవ్యులు నామన లక్ష్మణ్–మౌనిక లక్ష్మి దంపతులు రూ. 10,116,

హైదరాబాద్ చెందిన వెలువలి విక్రమ్–పావని దంపతులు రూ. 5,116 విరాళంగా సమర్పించారు.

వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ అసిస్టెంట్ అధికారి వై.శ్రీనివాస్ స్వామివారి చిత్రపటం, చరిత్ర పుస్తకం, శేష వస్త్రాలతో సత్కరించారు.

## ఆత్రేయపురంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

* కిమ్స్, మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో వైద్య సేవలు - గ్రామ ప్రజల్లో ఆరోగ్య అవగాహన





**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్12:**మండల కేంద్రం అయిన ఆత్రేయపురం గ్రామంలో బుధవారం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని కిమ్స్ హాస్పిటల్స్, మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్, అడాప్ట్ ఎ విలేజ్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా నిర్వహించాయి. గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణ, క్యాన్సర్ పై ముందస్తు గుర్తింపు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా కిమ్స్ అధినేత శ్రీ చైతన్య రాజు, యువ నాయకులు బండారు సంజీవ్, వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ముదునూరి రామభద్ర రాజు, గాదిరాజు ప్రసాదరాజు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో వైద్యులు గ్రామ ప్రజలకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు, బ్రెస్ట్, సర్వైకల్, ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్‌లు నిర్వహించారు.శిబిరం సందర్భంగా వైద్యులు క్యాన్సర్ నిరోధక చర్యలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఆహారపు అలవాట్లు, జీవనశైలి, ధూమపానం, మద్యపానం వల్ల కలిగే హానికర ప్రభావాలపై వివరించారు. క్యాన్సర్‌ను సమయానికి గుర్తిస్తే అది నయం అయ్యే వ్యాధి అని వైద్యులు తెలిపారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళా సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిర్వాహకులు గ్రామ ప్రజల సహకారానికి ధన్యవాదాలు తెలిపారు.

# చిరు ధాన్యాలు సాగుపై రైతులు అవగాహన పెంచుకోవాలి.





**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్ 12:** చిరుధాన్యాల సాగుపై రైతులు అవగాహన పెంచుకోవాలని రైతు శిక్షణా కేంద్రం ఏ డి ఏ మాల కొండయ్య అన్నారు. బుధవారం జగపతినగరం గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి అధ్యక్షతన చిరుధాన్యాలు, వాటి ఆధారిత ఉత్పత్తులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతు శిక్షణా కేంద్రం ఏ డి ఏ మాలకొండయ్య, ఏఓ సంజీవ్ ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చిరుధాన్యాలు వేసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు రైతులకు వివరించారు. ఏఓ సంజీవ్ మాట్లాడుతూ భూసారం పెరుగుతుందని, చిరు ధాన్యాల ఉత్పత్తులకు ప్రస్తుతం మార్కెట్లో మంచి గిరాకీ ఉందని,కాబట్టి రైతులకు తప్పనిసరిగా పంట మార్పిడి చేసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి నాగం సుధామాధురి మాట్లాడుతూ ప్రస్తుతం వరి కోతలు అవుతున్నందున రైతులందరూ ధాన్యాన్ని బాగా ఆరబెట్టుకోవాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఆకుల సురేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు రమ్య,మంజుష మణికంఠ,పలువురు రైతులు పాల్గొన్నారు.

# వాడపల్లి వెంకన్న నిత్య అన్నదానానికి భక్తుల విరాళం

* భక్తుల రద్దీతో కోనసీమ తిరుమల క్షేత్రం కళకళలాడింది





**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 12:** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి క్షేత్రంలో బుధవారం తెల్లవారుజామున స్వామివారి మేలుకొలుపు సేవ, ఐశ్వర్య లక్ష్మీ హెూమం, అలంకారోత్సవం, సుప్రభాత సేవలను ఆలయ అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్తీకమాసం పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని తెలుగురాష్ట్రాల నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు.

ఉదయం నుంచి ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కళకళలాడింది. స్వామివారి వసంత మండపంలో అష్టోత్తర శతనామ పూజ, గాలి ఆలం సేవలు జరగగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం అందరికీ కేంద్ర ప్రసాదాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆలయ నిత్య అన్నదాన పథకానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, మందలపల్లి గ్రామానికి చెందిన గారపాటి సూర్యనారాయణ –అనురాధ దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి రూ.1,00,116 విరాళం సమర్పించారు. వీరిని ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించగా, ఆలయ ఉప కమిషనర్ ఎం.ఎస్. సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం బహుకరించారు. కార్యక్రమం భక్తి, భరిత వాతావరణంలో వైభవంగా ముగిసింది.

# టీడీపీ కార్యకర్తల పార్టీ... పార్టీకి కార్యకర్తలే బలం



* ఎప్పటికీ రాజమండ్రి టీడీపీకి కంచుకోటే
* 18న నగరానికి వస్తున్న లోకేష్
* క్యూబ్ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 12 :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ అని, పార్టీకి కార్యకర్తలే బలమని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. సిటీ నియోజకవర్గానికే ఎక్కువ నామినేటెడ్ పదవులు వచ్చాయని ఆయన అన్నారు. స్థానిక ఆనంద రీజెన్సీలోని పందిరి హాల్లో టీడీపీ నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ (క్యూబ్స్) కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ఇన్‌ఛార్జ్‌లు,యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు,బూత్ కమిటీలతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ , ప్రజల పక్షాన పోరాడినందుకే గత వైకాపా ప్రభుత్వం తమపై కేసులు పెట్టిందని, కేడర్ కోసం, ప్రజా సమస్యలపై పోరాటాలు చేశామని గుర్తు చేశారు. తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున పేద విద్యార్థులకు ఫీజులు, పేదలకు వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం చేస్తున్నట్టు తెలిపారు, వివిధ సంస్థల నుంచి ఈ 15 నెలల్లోనే సుమారు రూ. 7.60 కోట్లు సీఎస్ఆర్ నిధులు తీసుకువచ్చి సేవా కార్యక్రమాలు చేసినట్టు తెలిపారు. నగరంలో 30 పార్కులను అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. ఎండోమెంట్ కమిటీల్లో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఎప్పటికీ రాజమహేంద్రవరం తెలుగుదేశం పార్టీకి కంచుకోటన్నారు. నగరం లో బ్లేడ్ , గంజాయి బ్యాచ్ లను అరికట్టడం జరిగిందన్నారు. ప్రారంభోత్సవాల కోసం మంత్రి నారా లోకేష్ ఈ నెల 18న రాజమహేంద్రవరం వస్తున్నట్టు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణు గోపాల రాయుడు, కార్యదర్శి కాశీ నవీన్ కుమార్, తాడేపల్లిగూడెం పరిశీలకుల నక్కా చిట్టిబాబు, టిఎన్‌టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు, నాయకులు దొండపాటి సత్యంబాబు, మాలే విజయలక్ష్మి, ఉప్పులూరి జానకి రామయ్య, కొయ్యల రమణ, బుడ్డిగ రవి, మొటమాటి సత్యనారాయణ తదితరులు మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. మంత్రి నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు, వివిధ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కడియం మండలంలో పేదలు గృహ ప్రవేశాల వేడుకలు

* రాష్ట్ర ప్రభుత్వం పేదవారి స్వంత ఇంటి కలను సాకారం చేస్తోంది
* ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 12** రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలోని కడియం మండలంలో పలు అభివృద్ధి పనులు, గృహ ప్రవేశ కార్యక్రమాలు బుధవారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమాల్లో శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, నూతన భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదవారి స్వంత ఇంటి కలను సాకారం చేయడమే కాకుండా గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి పేద కుటుంబానికి నే గృహం కలిగి ఉండేలా 'ప్రతి ఇంటికి గృహం %–% ప్రతి కుటుంబానికి గౌరవం' అనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

**అభివృద్ధి పనులలో...**

కె. సావరం గ్రామంలో రూ 22.00 లక్షల నిధులతో సిసి డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన ,దామిరెడ్డిపల్లి గ్రామంలో రూ %ఎ%43.60 లక్షలతో గ్రామ సచివాలయం భవనం ప్రారంభం చేసారు. ఆర్, బి విభాగం ఆధ్వర్యంలో సిసి రోడ్డు ప్రారంభం రూ నాబార్డ్ రూ 180.00 లక్షల తో సిసి రోడ్డు ప్రారంభం, దుళ్ల గ్రామంలో ఎం పీ పీ సంప్ రూ.3.00 లక్షల తో మోటారు నిర్మాణనికి పునాది వేయడం జరిగింది. రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో మొత్తం 375 ఇళ్లు పూర్తిచేసి లబ్ధిదారులకు గృహప్రవేశాలు చేయడం జరిగిందనీ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. కడియం మండలంలో 164 ఇళ్లు, రాజమహేంద్రవరం రూరల్ మండలంలో 175 ఇళ్లు పూర్తయ్యాయన్నారు. వీటిలో 339 పి ఎం ఏ వై, బి ఎల్ ఎస్ ఇళ్లు, పి ఎం ఏ వై, 36 – గ్రామీణ పథకాల కింద గృహాలు నిర్మించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీవీజీటీ ,ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కుటుంబాలకు అదనపు ఆర్థిక సహాయం అందజేస్తూ సామాజిక సమానత్వాన్ని ప్రతిష్టించిందన్నారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్, కడియం సర్పంచ్ ఎం సత్యవతి, వైస్ సర్పంచ్ వెలుగుబంటి రఘురాం, ఎపిఐఐసి డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, తహశీల్దార్ ఎం సునీల్ కుమార్ , ఎంపిడిఓ కె.రమేష్, హౌసింగ్ అధికారి శ్రీకాంత్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రవాణా శాఖ సేవల పై సోషల్ మీడియా లో వచ్చే వదంతులను నమ్మవద్దు

## తూర్పు గోదావరి జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 12** ప్రజలు చట్టబద్ధంగా దరఖాస్తులు చేసుకుని, అవసరమైన పత్రాలు సమర్పిస్తే, రవాణా శాఖ త్వరితగతిన సేవలు అందిస్తుందని జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్ మంగళవారం తెలియ చేశారు. జిల్లా రవాణా కార్యాలయం ద్వారా ప్రజలకు వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, ఓనర్‌షిప్ ట్రాన్స్‌ఫర్, వాహన పన్ను చెల్లింపు, ఫిట్‌నెస్ సర్టిఫికేట్, ఇతర అనుబంధ సేవలు పారదర్శకంగా నిరంతరం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లా రవాణా కార్యాలయం ప్రతి పని దినాలలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ప్రజలకు సేవలందిస్తుందని, ఎటువంటి అంతరాయం లేదని ఆయన స్పష్టం చేశారు. కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియా లేదా స్థానిక వర్గాల్లో రవాణా కార్యాలయం సేవలు నిలిచిపోయాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రజలు వదంతులను నమ్మరాదనీ, అన్ని పౌర సేవలు చట్టబద్ధమైన విధానంలో నిరంతరంగా అందుబాటులో ఉన్నాయిని తెలిపారు. నేరుగా జిల్లా రవాణా అధికారి ని, లేదా కార్యాలయ పరిపాలన అధికారులని కలసి సమస్య పరిష్కారం చేసుకోగలరని విజ్ఞప్తి చేసారు.

వాహనాలకు సంబంధించిన అన్ని సేవలు ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్లు ద్వారా నేరుగా పొందవచ్చునని తెలియ చేశారు. రవాణా శాఖ అందించే సేవలు పూర్తిగా పారదర్శకంగా, ఫీజు వివరాలు ఆన్‌లైన్‌లో స్పష్టంగా ఇచ్చామని పేర్కొన్నారు.

ప్రజల సౌకర్యార్థం జిల్లా రవాణా కార్యాలయం లో ప్రత్యేక పౌర సేవా కౌంటర్, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ఏర్పాటు చేసామని సురేష్ తెలిపారు. ఏదైనా సేవాపరమైన ఇబ్బంది, ఆలస్యం లేదా ఫిర్యాదు ఉంటే, ప్రజలు నేరుగా కార్యాలయ అధికారుల్ని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. టెక్నాలజీ వినియోగంతో ప్రజలకు ఇబ్బంది లేకుండా సౌకర్యవంతమైన సేవలను అందించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.





**ఏలూరు జిల్లా,ఉంగుటూరు, నవంబర్ 12 (పెన్ పవర్):** ఉంగుటూరు మండలం కైకరంలోని అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం నాణ్యతను, పూర్వ ప్రాథమిక విద్యా అమలు విధానాన్ని ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మారెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. బుధవారం ఆయన 24/2 కోడ్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, చిన్నారుల బరువులు, మెనూ అమలు, ఆహార నిల్వల నాణ్యతపై సమగ్రంగా తనిఖీ చేశారు.

కేంద్రంలో చిన్నారులకు అందించే పౌష్టికాహారాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన, లబ్ధిదారులతో కూడా మాట్లాడారు. ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం పై గ్రామాల్లో అవగాహన కల్పించే బాధ్యత అంగన్వాడీ కార్యకర్తలదేనని ఆయన పేర్కొన్నారు. ఈ దిశగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

తదనంతరం ఆయన స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల సందర్శించి విద్యార్థుల సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ఏలూరు జిల్లా ప్రాజెక్టు అధికారి సుజాత, పౌర సరఫరాల శాఖ డీఎం మూర్తి, డీఎస్‌వో విల్సన్, భీమడోలు సీడీపీవో సునీల్ రాజ్ శేఖర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే ప్రాణం - ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**కొత్తపేట,పెన్ పవర్, నవంబర్ 12:** తెలుగుదేశం పార్టీ బలం నాయకుల్లో కాదు - కార్యకర్తల్లోనే ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో బండారు బులి సత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో జరిగిన మండల, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, గ్రామ బూత్ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తరువాత మండల, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, గ్రామ మరియు బూత్ కమిటీలతో ప్రమాణ స్వీకారం చేయించి, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ ം"కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి ప్రాణం. కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వడంలో మా పార్టీ ఎప్పుడూ ముందుంటుంది. పదవులు పొందిన నాయకులు అందరికీ అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలి" అని పిలుపునిచ్చారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయంకోసం అందరూ ఏకతాటిపైకి రావాలని సూచించారు. "అందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేయాలి" అని ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు.

తరువాత భోజన కార్యక్రమం నిర్వహించగా, ఎమ్మెల్యే స్వయంగా నాయకులు, కార్యకర్తలకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి రాంబాబు, ఆకుల రామకృష్ణ, బండారు సంజీవ్‌తో పాటు నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.





**పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం, నవంబర్ 12 (పెన్ పవర్):** ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పని చేస్తూ, ప్రభుత్వం అందించే పథకాలను ప్రజల్లోకి చేరేలా చూడాలని ఏపీఐఐసీ చైర్మన్ శ్రీ మంతెన రామరాజు పిలుపునిచ్చారు.

తాడేపల్లిగూడెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మరియు రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ శ్రీ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) ఆధ్వర్యంలో మండల కమిటీ, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు, గ్రామ మరియు వార్డు కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏపీఐఐసీ చైర్మన్ శ్రీ మంతెన రామరాజు, ఏపీ సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ చైర్మన్ శ్రీ మందలపు రవి మాట్లాడుతూ పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉండి, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ గొర్రెల శ్రీధర్, పార్టీ నాయకులు, మండల, క్లస్టర్, యూనిట్, బూత్, గ్రామ మరియు వార్డు కమిటీల ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.





**ఏలూరు జిల్లా, ఉంగుటూరు, నవంబర్ 12 (పెన్ పవర్):** రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి పిలుపుతో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉంగుటూరులో భారీ ఎత్తున నిరసన ప్రదర్శన ర్యాలీ నిర్వహించబడింది. ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే, పిఏసి సభ్యులు పుప్పాల వాసు బాబు ఆధ్వర్యంలో బుధవారం నాలుగు మండలాల నుంచి వచ్చిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

ఉంగుటూరు ప్రధాన వీధుల్లో నినాదాలతో ర్యాలీ సాగి, తహసిల్దార్ కార్యాలయానికి చేరుకుంది. అనంతరం తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలను పక్కనబెట్టి మెడికల్ కాలేజీలను ప్రైవేట్ చేతుల్లోకి ఇవ్వాలనే నిర్ణయం తీసుకోవడం దురదృష్టకరమని విమర్శించారు. పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడేలా చేసే ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో నాయకులు మరద మంగారావు, శంకు సచ్ కుమార్, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జడ్పిటిసి సభ్యురాలు కొరిపల్లి జయలక్ష్మి, మాజీ ఏఎంసీ చైర్మన్ రమాదేవి, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

## మల్లంపల్లి శరభయ్య సంస్మరణ పద్యకావ్య పురస్కారానికి దరఖాస్తులు ఆహ్వానం

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 12:** సంస్కృతాంధ్ర సాహిత్య వారధి మల్లంపల్లి శరభయ్య సంస్మరణ సందర్భంగా పద్యకావ్య పురస్కారాన్ని అందచేయడానికి "ప్రవాహ వాణి" యూ ట్యూబ్ ఛానల్ నిర్వాహకులు రచయితల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. మల్లంపల్లి శరభయ్య జన్మదినమైన మార్చి 23 న రాజమహేంద్రవరంలో జరుగనున్న సభలో ఈ పుర స్కారాన్ని అందించటం జరుగుతుంది.

ఈ పురస్కారం లో భాగంగా విజేతకు రూ.25,000 అందించటం జరుగుతుంది. 18 నుంచి 40 ఏళ్ల మధ్య వయసులో ఉన్న వారు తాము స్వయంగా ప్రచురించుకొన్న పద్యకావ్యాలు, ఖండకావ్యాలు, కవితా సంపుటులు, సంకలనాలు, శతకాలు ఈ పురస్కారపు ఎంపికకు పంపవచ్చు. వారు 2025 సంవత్సరంలో మాత్రమే ప్రచురించిన కావ్యాల మూడు ప్రతులు 2026 సంక్రాంతి లోగా పంపాలి. ప్రాథమిక పరిశీలనలో ఎంపికైన గ్రంథాల నుండి ఇద్దరు న్యాయనిర్ణేతలు తుది నిర్ణయాన్ని ప్రకటిస్తారు. కవులు తమ రచనలను 2026 సంక్రాంతి లోగా ఫణిహారం వల్లభాచార్య, ప్లాట్ 32, ఫ్లాట్ 112, విక్టోరియా మెమోరియల్ స్కూల్ గ్రౌండ్స్ ఎదురుగా, హుడా కాంప్లెక్స్, సరూర్ నగర్, హైదరాబాద్ - 500035 చిరునామాకు పంపాలి

## నగరాన్ని ప్రశాంతంగా, శాంతియుతంగా ఉండేలా చూడాలి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 12:** ఈ నెల 5 వ తారీఖున స్థానిక రామకృష్ణ థియేటర్ వద్ద ఎలుకల ధనుంజయ్, అతని కుమారుని మీద జరిగిన దాడికి నిరసనగా వై.యస్.ఆర్. సిపి జాతీయ అధికార ప్రతినిధి, మాజీ పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్, మాజీ గ్రీనింగ్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్, పార్టీ ముఖ్య నాయకులు, బాధిత కుటుంబ సభ్యులతో బొమ్మూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ, కేవలం 200 రూపాయల కోసం 2వ తరగతి చదువుతున్న బాలుడి ఎదురుగా, తండ్రి ఎలుకుల ధనుంజయ్ మీద దాడి చేసిన తీరు పట్ల ఆవేదన వ్యక్తం చేశారు, పార్టీ నాయకులు పీట రామకృష్ణ బాధితుడిని ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకుని వెళ్లగా, డ్యూటీ డాక్టర్ లేకపోవడం కట్టు వేసి వెళ్ళిపొమ్మనడం , తలకి దెబ్బకు స్కాన్ తీయక పోవడం సిబ్బంది నిర్లక్ష్య ధోరణి కనిపిస్తుందన్నారు. అయితే,నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబానికి పోలీస్ రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని భరత్ కోరారు. గతంలో మోరంపూడి ఫ్లైఓవర్ శిలాఫలకం ధ్వంసం చేసిన వారిపైన పోలీస్ శాఖ చర్యలు చేపట్టాలని భరత్ కోరారు.

## అందరికీ ఇల్లు పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి, పెన్ పవర్, నవంబర్ 12:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలని సంకల్పంతో అందరికీ ఇల్లు పథకాన్ని అమలు చేస్తున్నట్లు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. బుధవారం తాటి యాకుల గూడెం గ్రామంలో గృహప్రవేశ మహోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అందరికీ ఇల్లు పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల ఇల్లు గృహప్రవేశం మహోత్సవం జరుగుతున్నట్లు అని తెలిపారు. ఈ పథకం ద్వారా కుటుంబాలు సొంత గృహ స్వప్నాన్ని సహకారం చేసుకుంటున్నయని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్, ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, గ్రామ సర్పంచ్ వనమా రాంబాబు, గ్రామ టిడిపి అధ్యక్షులు గంధం వెంకటేశ్వరరావు, జీలుగుమిల్లి సొసైటీ చైర్పర్సన్ సరిపల్లి సత్యనారాయణ రాజు, ఎంపీటీసీ నాలి శ్రీను, కూటమి నాయకులు పదం వెంకటకృష్ణ, తమ్మన సాంబ, కోర్స దుర్గారావు ,బండారు అనిల్, పానుగంటి శ్రీనివాస్, కట్టుపల్లి రాజా, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడ్డతీగల మండలంలో నూతన గృహప్రవేశాలు...



**అడ్డతీగల, పెన్ పవర్, నవంబర్ 12:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 3లక్షల సామూహిక గృహప్రవేశాల్లో భాగంగా, అడ్డతీగల మండలం అని గేరు గ్రామంలో గృహప్రవేశాలు కార్యక్రమం అధికారులు వైభవంగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి ఎం. రుక్మాందయ్యా విచ్చేశారు ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర మొత్తం మూడు లక్షల సామూహిక గృహప్రవేశాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ముఖ్యమంత్రి ఆదేశాలు అనుసారం బుధవారంఅనిగేరు గ్రామంలో గృహప్రవేశాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అలాగే మండలంలో మంజూరైన గృహాలు అన్ని పూర్తి చేసుకొని పూర్తిస్థాయిలో నిర్మించుకోవాలని ఆయన కోరారు. ఈరోజు గృహప్రవేశాలు నిర్వహిస్తున్న ప్రతి లబ్ధిదారుడికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని, ప్రత్యేక అధికారి రుక్మాందయ్యా తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎన్. దొరకయ్య, ఎంపీడీవో ఏ.వి.వి కుమార్, గ్రామ సర్పంచ్ పప్పులు. చిట్టెమ్మ, ఎంఈఓ లు పి. శ్రీనివాస్, ఎం. రమేష్,హౌసింగ్ ఏఈ ఏ.రాజశేఖర్ బాబు, వర్క్ ఇన్స్పెక్టర్ చంద్రమ్మ, పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు, సచివాలయం సిబ్బంది మరియు వార్డ్ మెంబర్లు,స్థానిక నాయకులు, లబ్ధిదారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనార్ధన స్వామి ఆలయానికి యాత్రికుల తాకిడి



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 12:** ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ప్రఖ్యాతి గాంచిన నవ జనార్ధన స్వామి ఆలయాల్లో ఒకటైన శ్రీశ్రీదేవి భూదేవి సమేత జనార్ధనస్వామి ఆలయానికి బుధవారం యాత్రికులు పోటెత్తారు. కార్తీకమాసం విశిష్టతను పురస్కరించుకుని చిత్తూరు జిల్లా మదనపల్లి, ప్రకాశం జిల్లా గిద్దలూరు, విజయవాడ, తణుకు తదితర ప్రదేశాల నుంచి వివిధ బస్సులలో వచ్చిన యాత్రికులకు ఆలయ కమిటీ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారాణల మధ్య యాత్రికులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు ఆలయ విశిష్టతను స్థానిక కమిటీ సభ్యులను అడిగి తెలుసుకుని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. నారద మహామునిచే ప్రతిష్టించబడి ప్రాచీన చరిత్ర కలిగిన ఈ దేవాలయ గొప్పతనాన్ని ప్రసార మాధ్యమాల్లో తెలుసుకున్నామని మహిళలు వ్యాఖ్యానించారు. స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా భావిస్తున్నానని యాత్రికులు తెలిపారు.

## 32 లక్షలతో రోడ్డు విస్తరణ పనులకు - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శంకుస్థాప



**రాజమహేంద్రవరం పెన్ పవర్, నవంబర్ 12:** స్థానిక ప్రియాంక్ గార్డెన్స్ సమీపంలోని కొకొనట్ జ్యూస్ సెంటర్ నుంచి జాగృతి జంక్షన్ వరకూ రూ. 32 లక్షలతో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనుల కోసం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. తాము ప్రజాధనం దుర్వినియోగం కాకుండా అవసరమైన పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. నగరంలో దాదాపుగా 30 పార్కులను అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వంలో నెరవేరుతున్న పేదల సొంత కళ

* సామూహిక గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు





**కాకినాడ, నవంబర్ 12 ,పెన్ పవర్:** పేద వర్గాల సొంతింటి కలను నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. బుధవారం నగరంలోని 10వ,12వ డివిజన్ల పరలోవపేట పూలే పాకులు, దుమ్మలపేట తారకరామ నగర్ ప్రాంతాల్లో పి ఎం ఏ వై పథకం కింద నిర్మించిన గృహాల లబ్ధిదారులతో సామూహిక గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించి, గృహ మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఎన్టీఆర్ ఆశయాల ప్రకారం పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం. రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల ఇళ్లను పూర్తి చేసి గృహప్రవేశ మహోత్సవాలు నిర్వహించడం జరుగుతోంది," అని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం గృహ రుణాలను విడుదల చేయకుండా రూ.920 కోట్ల బకాయిలు పెట్టిందని విమర్శించారు. "వైసిపి ప్రభుత్వం పేదల సొంతింటి కలకు తాళం వేసింది. కానీ నేడు కూటమి ప్రభుత్వం ఆ తాళం విరిచి పేద కుటుంబాలకు ఆనందం పంచుతోంది," అని కొండబాబు పేర్కొన్నారు. శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం ఇళ్ల స్థలాల పేరుతో ప్రజలను మోసం చేసిందని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి అర్హుడికి సొంతింటి కల నెరవేరుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి ఎన్వీవీ సత్యనారాయణ, డి ఈ సత్యనారాయణ రెడ్డి, ఈ ఈ వై. శ్రీనివాస్,ఏఈ సోమిరెడ్డి, సురేష్ కుమార్, నాయకులు తుమ్మల సునీత రమేష్, ఎరిపిల్లి రాము, మూగు రాజు, చోడిపిల్లి సతీష్, మోస పేతురు, గంపల లక్ష్మణరావు, దిబ్బడ పోలరాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి స్వంతఇంటి కలను సాకారం చేస్తున్న కూటమి ప్రభుత్వం







* ఎంపి ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే నెహ్రూ
* కామరాజుపేటలో ఘనంగా పీఎం అవాస్ యోజన - 2.0 గృహప్రవేశాలు
* జలజీవన్ మిషన్ లో వాటర్ ట్యాంక్ ప్రారంభం
* హైస్కూల్ ప్లస్ లో 76.26 లక్షల రూపాయల మౌలిక సదుపాయాల పనులకు శంకుస్థాపన

**గోకవరం, పెన్ పవర్, నవంబరు 12 :** మండలంలోని కామరాజుపేట గ్రామంలో బుధవారం పలు అభివృద్ధి పనులు, గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ పాల్గొని పలు కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ "పేదవారి స్వంత ఇంటి కల సాకారం అయ్యేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. పిఎం అవాస్ యోజన 2.0 ద్వారా ఇంకా పూర్తికాని ఇళ్ల నిర్మాణానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేయూత అందిస్తున్నాయని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చొరవతో జల జీవన్ మిషన్ కింద కేంద్రం నుంచి పెద్ద ఎత్తున నిధులు తెచ్చినట్లు చెప్పారు. గత ప్రభుత్వం హయాంలో రాష్ట్రం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడంతో కేంద్ర గ్రాంట్ చేసిన 21 వేల కోట్ల రూపాయలలో 16 నుండి18 వేల కోట్ల రూపాయల నిధులు వెనక్కి వెళ్లిపోయాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ
తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 8,773 మంది లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకుని నేడు గృహప్రవేశాలు చేసుకుంటున్నారని తెలిపారు.
ప్రధాన మంత్రి అవాస్ యోజన అర్బన్ కింద రాజమహేంద్రవరం, కొవ్వూరు, నిడదవోలు మున్సిపాలిటీల పరిధిలో 800 ఇళ్లు మంజూరు అయ్యాయన్నారు. యూనిట్‌కి రూ.2.50 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నందున లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఇళ్లు లేని పేద వారినీ గుర్తించి,
అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త ఇళ్లు మంజూరు చేయాలనే దిశగా జిల్లా వ్యాప్తంగా సర్వే చేపట్టడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. అర్హత కలిగిన ఉన్న వారు పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ పేదవారికి సొంత ఇల్లు కల్పించడం కూటమి ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో సామాజిక న్యాయం, అభివృద్ధి రెండింటికీ ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం కృషి చేస్తోంది," అన్నారు.
గత 17 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు నిర్వహించడం ప్రభుత్వం సంకల్పబలానికి నిదర్శనం అని తెలిపారు.
గోకవరం మండలంలో మొత్తం 168 ఇళ్ల గృహప్రవేశాలు, అందులో 43 ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద,125 గ్రామీణ పథకాల కింద పూర్తిచేయడం ఆనందదాయకమని పేర్కొన్నారు.
"రాజకీయాలకు అతీతంగా పేదల సంక్షేమం కోసం పని చేయాలి. నిజమైన అర్హత కలిగిన లబ్ధిదారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుంటుంది," అని స్పష్టం చేశారు. అన్న నందమూరి తారక రామారావు ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు
"గతంలో పాత ఇంటిలో నివసించేవాళ్లమని దేశ ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందించిన ఆర్థిక సహాయంతో ఇప్పుడు మా స్వంత ఇంటిని నిర్మించుకున్నాం," అని కామరాజుపేటకు చెందిన లబ్ధిదారులు లోక్కోజు సత్యవేణి రవి దంపతులు తెలిపారు. ప్రభుత్వం మా జీవితకాల కలను నిజం చేసిందని పేర్కొంటూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ , జిల్లా అధికారులకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
పీఎం శ్రీ పథకం కింద సర్వశిక్షా అభియాన్ నిధులతో రూ.76.26 లక్షల అంచనా వ్యయంతో జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్ కామరాజుపేట పాఠశాలలో పలు మౌలిక సదుపాయాల పనులకు శంకుస్థాపన చేశారు. ఇందులో 23.10 లక్షల ఖర్చుతో నిర్మించే కెమిస్ట్రీ ల్యాబ్ , 18.50 లక్షల ఖర్చుతో నిర్మించే కంప్యూటర్ ల్యాబ్ , 23.10 లక్షల ఖర్చుతో నిర్మించే ఫిజిక్స్ ల్యాబ్, 5 లక్షల ఖర్చుతో ఏర్పాటు చేసే ప్లే ఫీల్డ్ ఉన్నాయి.
అదేవిధంగా జల జీవన్ మిషన్ కింద 60 వేల లీటర్ల సామర్థ్యంతో 45 లక్షల రూపాయల వ్యయంతో సుమారు ఒక కిలోమీటరు మేర పైప్ లైన్ వ్యవస్థ పనులు ప్రారంభించారు. అనంతరం కొత్తపల్లి గ్రామంలో రైతుసేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, సర్పంచ్ అడపా వెంకట్రావు , ఎంపీటీసీ అడపా సుహాసిని, సొసైటీ డైరెక్టర్ పిర్ల వెంకటేశ్వరరావు, మండలంలోని ఇతర ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు,హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్ బుజ్జి, ఎస్ ఎస్ ఏ పిడి ఎస్ సుభాషిణి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవ రావు, డిసివో ఎమ్ వి వెంకట రమణ,ఎంపీడివో ఎమ్. గోవింద్, తహసిల్దార్ రామకృష్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుకొండ శ్రీ వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి 72 వ షష్టి గోడపత్రిక ఆవిష్కరణ..

* ఆరు రోజులు అత్యంత వైభవంగా షష్టి మహోత్సవాలు..
* ఆలయ కమిటీ సభ్యులు





**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 12:** కోరుకొండ శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి 72వ షష్టి మహోత్సవముల గోడపత్రిక ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. బుధవారం సాయంత్రం శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి ఆలయం వద్ద ఈనెల 26వ తారీకు నుండి ఆరు రోజులు అత్యంత వైభవంగా షష్టి మహోత్సవాలకు భారీ ఏర్పాట్లు చేపడుతున్నట్లు కమిటీ సభ్యులు మీడియాకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ యోగా పోటీలలో పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయికి ఎంపిక



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 12:** ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ ఉద్యోగుల కోసం నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీలలో పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యాయులు తమ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ పోటీలు బుధవారం భీమవరం డిఎన్ఆర్ కళాశాల ఆవరణలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోదుగగుంట వ్యాయామ ఉపాధ్యాయుడు బడుగు చంద్రశేఖర్, ఆరవెల్లి హైస్కూల్ ప్లస్ సైన్స్ టీచర్ చల్లా హేమలత, చెరుకువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిందీ టీచర్ హెచ్. రమాదేవిలు అద్భుత ప్రదర్శనతో రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు.
ఈ ముగ్గురు ఉపాధ్యాయులు నవంబర్ 21న విజయవాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా తరపున పాల్గొననున్నారని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎన్. మోహన్‌దాస్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు క్రీడా రంగంలో కూడా విశేష ప్రతిభ చూపడం గర్వకారణమని అభినందించారు.

## రమేష్ రాజు సంతాప సభలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి







**కొత్తపేట,పెన్ పవర్, నవంబర్ 12:** కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు మరణం పట్ల జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి గాఢ సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం కొత్తపేటలో మాజీ అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు నివాసంలో నిర్వహించిన రమేష్ రాజు స్మరణ సభలో చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. రమేష్ రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి, అనంతరం మౌనం పాటించారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ, "రమేష్ రాజు మరణం నాకు, మా కుటుంబానికి, పార్టీకి తీరని లోటు. వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధిలో ఆయన కీలక పాత్ర పోషించారు. రెండు సార్లు దేవస్థానం చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన, ఒక్క మచ్చ కూడా లేకుండా పని చేసి ప్రజల మన్ననలు పొందారు" అన్నారు. "వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ఆయన చైర్మన్‌గా ఉన్నప్పుడు వాడపల్లిలో అన్నదాన మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆ సేవ ఆయన భక్తి భావానికి ప్రతీక" అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, బూత్ మేనేజర్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలను ఒకేసారి తీసుకువచ్చిన ఏకైక నాయకుడు వైయస్ జగన్





మాజీ మంత్రి తోట నరసింహం

**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 12:** రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలను ఒకేసారి తీసుకువచ్చిన ఏకైక నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని మాజీమంత్రి, వైసీపీ జగ్గంపేట ఇన్చార్జి తోట నరసింహం అన్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం జగ్గంపేటలో వైసీపీ నాయకులు శాంతియుత నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి వైసీపీ ఇన్చార్జి తోట నరసింహం, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట శ్రీరాంజీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా జగ్గంపేట కోనేటి వీధి నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నినాదాలు చేసుకుంటూ జగ్గంపేట తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ జేవిఆర్ రమేష్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం మాజీ మంత్రి తోట నరసింహం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో పేద విద్యార్థులకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో చదువుకోవాలనే ఉద్దేశంతో ఎకరం భూమి 60 లక్షలు నుండి 70 లక్షల వరకు కొనుగోలు చేస్తే నేడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ స్థలాన్ని100 రూపాయలకు ధారాధత్తం చేసే దిశగా, వారికి నచ్చిన వారికి దోచి పెట్టే విధంగా జీవోలు ఉన్నాయన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 17 మెడికల్ కాలేజీలను తీసుకురావడం జరిగిందని వాటిలో ఏడు కాలేజీలు ఇప్పటికే నిర్మాణాలు పూర్తయ్యాయని వాటిలో తరగతులు కూడా నిర్వహిన్నారన్నారు. వీటితో పాటు మరో 10 కాలేజీలు ఇప్పటికే నిర్మాణ దశ పూర్తయిందన్నారు. పేద విద్యార్థులకు విద్య అందాలని వైద్యులుగా వారు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో కొన్నివేల కోట్లతో ప్రభుత్వ హాస్పిటల్స్ తో పాటు కళాశాలలు కూడా నిర్మించడం జరిగిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు చేయడం చాలా దారుణమని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి ఎంపీపీ చలగళ్ల దొరబాబు, జగ్గంపేట మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా, జిల్లా జిల్లా వైస్ ప్రెసిడెంట్ రామకుర్తి మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి కరుటూరి శ్రీనివాస్, పబ్లిసిటీ విభాగం రామకుర్తి జగాలు, జగ్గంపేట టౌన్ అధ్యక్షులు కాపవరపు ప్రసాద్, జిల్లా కార్యదర్శి వరుపుల సూరిబాబు, వాణిజ్య విభాగం అధ్యక్షుడు కరుటూరి వీర్రాజు, శ్రామిక విభాగం అధ్యక్షుడు గుర్రం మహాలక్ష్మి, గొల్లలగుంట గ్రామ సర్పంచ్ తిరుమల రాజు కృష్ణంరాజు, సర్పంచ్ పోట్రు వీర్రాజు, భూమాడ గణపతిరావు, మండల ప్రధాన కార్యదర్శిలు సప్ప రఘు, నక్కరాజు వీరబాబు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఇరుకు వంతెనకు మోక్షం కల్పించండి మహాప్రభో





- తరచూ ట్రాఫిక్ జామ్ తో నరకయాతన
- నూతన వంతెన నిర్మించాలని ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా కలెక్టర్ కు బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేత

**గోకవరం , పెన్ పవర్,నవంబర్ 12:** గోకవరం ఠాణా సెంటర్, దేవిచౌక్ సమీపంలో ఉన్న అతి పురాతనమైన ఇరుకు వంతెన స్థానంలో నూతన పెద్ద వంతెన నిర్మించాలని కోరుతూ స్థానిక బీజేపీ నాయకులు బుధవారం కామరాజుపేట గ్రామానికి విచ్చేసిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతానికి గోకవరం ఇరుకు వంతెన ప్రధాన మార్గమని ప్రభుత్వం మారిన తర్వాత వంతెన నిర్మాణం మాటను మర్చిపోయారన్నారు. అటు ఏజెన్సీ ప్రాంతానికి ఇటు మైదాన ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న ఇరుకు వంతెన 100 సంవత్సరాలు క్రితం బ్రిటిష్ కాలంలో అప్పటి రవాణా వ్యవస్థకు అనుకూలంగా నిర్మించారని, ప్రస్తుతం రవాణా వ్యవస్థ విపరీతంగా పెరిగిపోయిందన్నారు. ఇరుకు వంతెన మీదుగా నిత్యం వేలాదిగా వాహనాలు రాకపోలు సాగిస్తున్నాయని, ప్రస్తుతం వంతెన ఇరుకుగా ఉండటం, శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రమాదకరంగా మారడమే కాకుండా తరచూ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుందని. గంటల తరబడి వంతెనపై ఇరువైపులా రెండు కీలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోతున్నాయని అన్నారు. 108 అంబులెన్సు అత్యవసర వాహనాలు కూడా నిలిచిపోయి, తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. వంతెనపై కాలినడకన వెళ్ళే పరిస్థితి లేదని,దీంతో స్థానిక ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని, ఈ ఇరుకు వంతెనపై అనేక ప్రమాదాలు జరిగి, చాలామంది ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. అలాగే ఎప్పుడు, ఎటువంటి ప్రమాదం సంభవిస్తుందోనని సంభవిస్తుందోనని బిక్కు బిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో వంతెన నిర్మాణానికి పనులు ప్రారంభించి, మధ్యలోనే వదిలేసారని అన్నారు. తక్షణమే ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి ఇరుకు వంతెన స్థానంలో నూతన పెద్ద వంతెనను నిర్మించాలని వినతి పత్రంలో కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, దేశాల నరేష్, తటికొండ సురేష్, మందపాటి సతీష్, కేబుల్ రాజు,నండూరి దుర్గారావు, కాకర దుర్గారావు, ఆదం మణికంఠ, పిల్లి హర్ష, కొలుసు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.





**తాడేపల్లిగూడెం, నవంబర్ 12 (పెన్ పవర్):** పేదవారి సొంతింటి కలను నిజం చేయడమే ఎన్డీఏ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన పెంటపాడు మండలం చింతపల్లి గ్రామంలో ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పేదల సంక్షేమం దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన (%ూహీహ్%) పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

చింతపల్లి గ్రామ అభివృద్ధికి రూ.25 లక్షల రూపాయల వ్యయంతో పనులు చేపట్టినట్లు తెలిపారు. అందులో రూ.20 లక్షలు పి.ఎం.ఏ.జీ.వై-11 కింద, మరో రూ.5 లక్షలు గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించారని వివరించారు.

ప్రభుత్వ పథకాల లబ్ధి పొందిన వారు ఆ పథకాల ప్రయోజనాలను ఇతరులకు తెలియజేయాలని, తద్వారా మరింతమంది పేదలు లబ్ధి పొందేలా చేయాలని ఆయన కోరారు. "ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలందరికీ చేర్చడం మనందరి బాధ్యత" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి ఈతకోట తాతజీ, చాపల రమేష్, పుల్లా బాబి, పాలూరి వెంకటేశ్వరరావు, మద్దాల మణికుమార్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

మీకు కావాలంటే దీనిని పత్రికా ఆకృతిలో (శీర్షిక, ఉపశీర్షికలు, బోల్డ్ పేర్లు, కోట్ బాక్స్‌లతో) ముద్రణకు సిద్ధమైన ఫార్మాట్‌లో కూడా తయారు చేసి ఇవ్వగలను. కావాలా?

## 20 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 12:** కూటమి అధికారంలోకి వచ్చాక అర్హులైన వారందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందుతుందని జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. బుధవారం జగ్గంపేట టిడిపి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జగ్గంపేట నియోజకవర్గం లోని జగ్గంపేట మండలం 5, కిర్లంపూడి 4, గోకవరం7, గండేపల్లి మండలం 4 మొత్తం 20 మందికి 20 లక్షల 56 వేల రూపాయలు చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటు ఎన్టీఆర్ ఆరోగ్య సేవ, ఇటు ఇన్సూరెన్స్ లభించని రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో తోడ్పాటు అందిస్తుందన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఎక్కువ మొత్తంలో జగ్గంపేట నియోజకవర్గానికి తీసుకురావడానికి ఆయన చాలా కష్టపడుతున్నారని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అర్హులందరికీ పారదర్శకంగా చెక్కుల పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, బస్వా వీరబాబు, అడబాల భాస్కరరావు, దేవరపల్లి మూర్తి, చదరం చంటిబాబు, బుర్రి సత్తిబాబు, దిడ్డి శ్రీను, పీల మహేష్, బస్వా చిన్నబాబు, రాయి సాయి , తూము కుమార్, కుర్ల చిన్నబాబు, వెలమాటి కాశి, సూరిశెట్టి వెంకట శివ, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు .

## హెల్మెట్ ధరించిన వారికి రోజ్‌ఫ్లవర్, చాక్లెట్ బహుమతి

హెల్మెట్ లేకుండా వచ్చిన వారికి భారీ జరిమానా!





**కాకినాడ, నవంబర్ 12 పెన్ పవర్:**ట్రాఫిక్ నియమాలు పాటించేవారికి ప్రోత్సాహం, ఉల్లంఘన చేసేవారికి హెచ్చరికగా కాకినాడ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. హెల్మెట్ ధరించి వచ్చిన ద్విచక్ర వాహనదారులకు రోజ్‌ఫ్లవర్, మరియు ఫైవ్ స్టార్ చాక్లెట్ అందించి అభినందించగా, హెల్మెట్ లేకుండా వచ్చిన వారిపై భారీ జరిమానాలు విధించారు. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు, ఏఎస్పీ (ఎస్ డి పి ఓ) మనీష్ దేవరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో ట్రాఫిక్%-%1, 2 పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు ఎన్. రమేష్, డి. రామారావు , ట్రాఫిక్ ఎస్ఐలు ఈ ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు 130 ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్%-%2 పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు.ఏఎస్పీ మాట్లాడుతూ ం "హెల్మెట్ ధరించడం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా, వ్యక్తిగత భద్రతకు అవసరం. ముందు వెనుక కూర్చున్న ఇద్దరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ వంటి వాటికి దూరంగా ఉండాలి.మైనర్ డ్రైవింగ్ అనుమతించే తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు. కార్యక్రమంలో పాల్గొన్న పోలీసులు హెల్మెట్ వాడకంపై ప్రజల్లో అవగాహన కల్పించారు. "జీవితం విలువైనది – హెల్మెట్ మీ రక్షణ కవచం" అనే సందేశంతో డ్రైవ్ విజయవంతమైంది.

## 14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 12 :** గ్రంథాలయాలపై అవగాహన కల్పించడం, పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించడమే లక్ష్యంగా 58వ గ్రంథాలయ వారోత్సవాలను ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు పెద్దాపురం ప్రథమశ్రేణి గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక విలేఖరులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ వారోత్సవాల ప్రారంభం, బాలల దినోత్సవం, విద్యార్థినీ, విద్యార్థులతో స్వాతంత్ర సమరయోధుల వేషధారణలు,15వ తేదీ పుస్తక ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. 16వ తేదీ గ్రంథాలయ ప్రముఖులకు నివాళి, 17వ తేదీ కవి సమ్మేళనం, కవితల పోటీ, 18వ తేదీ వక్తృత్వం, వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు, 19న మహిళా దినోత్సవం, 20న వారోత్సవాల ముగింపు వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థినీ, విద్యార్థులు, స్థానిక విద్యా సంస్థలు, ఉపాధ్యాయులు, పుస్తక ప్రియులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.



## టిడిపి సీనియర్ కార్యకర్త తొట్టా. ప్రసాద్ ఆకస్మిక మృతి..



**అడ్డతీగల,పెన్ పవర్, నవంబర్ 12:** అడ్డతీగలకు చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త తోట్టా. ప్రసాద్ 41 బుధవారం తెల్లవారుజామున తన స్వగృహంలో 3.30 గంటల సమయంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు.

టిడిపి సీనియర్ నాయకుడు తొట్టా. ప్రసాద్ ఆకస్మిక మృతికి పలువురు నాయకులు, కార్యకర్తలు సంతాపం తెలియజేశారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె.సునీత, చక్రవర్తి, దంపతులు తొట్టా ప్రసాద్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు జర్త. వెంకటరమణారెడ్డి. ప్రసాద్ పార్థివదేహానికి తెలుగుదేశం పార్టీ జెండా కప్పి,పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు రమణారెడ్డి మాట్లాడుతూ సీనియర్ కార్యకర్త అయిన ప్రసాద్ ఎంత సౌమ్యుడు, స్నేహశీలి అని అందరితో కలుపుగోరిగా ఉండే ప్రసాద్ మృతి పార్టీకి తీరని లోటని, ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని వారి తల్లిదండ్రులను ఓ ద్దార్చారు. ప్రసాద్ కుటుంబాన్ని ఫోన్ ద్వారా తెలుగు యువత నియోజవర్గ ఇన్చార్జి మటం. విజయభాస్కర్, ఎమ్మెల్యే మిర్యాల. శిరీష దేవి పరామర్శించారు. ప్రసాద్ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన వారిలో భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఐవి.రమణ మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఎడ్ల. శ్రీనివాస్, వంక. సతీష్,నానాజీ,ఆనందరావు అలాగే ఈరోజు.పాపారావు మాస్టారు, కూటమి నాయకులు, భారీ ఎత్తున టిడిపి కార్యకర్తలు నివాళులు అర్పించారు. తొట్టా ప్రసాద్ మృతదేహానికి బుధవారం మధ్యాహ్నం హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు జరిగాయి, ఈ అంత్యక్రియలలో పెద్ద ఎత్తున కూటమి నాయకులు పార్టీ కార్యకర్తలు బంధువులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిర్బంధం అప్రజాస్వామికం



**అంబాజీపేట, పెన్ పవర్, నవంబర్12:** మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో పి.గన్నవరంలో నిర్వహించ తలపెట్టిన శాంతియుత ర్యాలీని అడ్డుకునేందుకు ప్రభుత్వం హౌస్ అరెస్టుల ద్వారా నిరంకుశ విధానాన్ని అవలంబించింది అని వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు నేలపూడి స్టాలిన్ బాబు విమర్శించారు. ప్రజాస్వామ్యతంగా తాము నిరసన తెలిపేందుకు అనుమతించకపోవడం దురదృష్టకరమైన అన్నారు. ప్రజాభీష్టం మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అంబాజీపేటలో తనను గృహ నిర్బంధం చేయడం ప్రాథమిక హక్కులకు భంగం కలిగించటమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు

అంబాజీపేట ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షులు ముత్తాబత్తుల ప్రశాంత్, అయినవిల్లి వైస్ ఎంపీపీ భయ్యా చినబాబు, సీనియర్ నాయకులు మైలే ఆనందరావు, మట్టపర్తి యజ్ఞశ్రీవెంకటేశ్వరరావు,
అంబాజీపేట వైసీపీ ఎస్.సీ సెల్ అధ్యక్షులు చింతపల్లి వెంకటేశ్వర రావు, కొల్లి శ్రీనివాస్, ఇసుకపట్ల శ్రీనివాసరావు తదితరులు సంఘీభావం తెలిపిన వారిలో ఉన్నారు.

## జన సైనికులకు అండగా జనసేన పార్టీ ఉంటుంది-సువర్ణ రాజు



**గోపాలపురం,పెన్ పవర్, నవంబర్ 12**
జనసైనికులుకు అండగా జనసేన పార్టీ ఎప్పుడు ఉంటుంద ని ఆ పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్లసువర్ణ రాజు అన్నారు. నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం ముసళ్ళ గుంట గ్రామానికి చెందిన శిరంగుల వెంకట సుబ్బారావు క్యాన్సర్ వ్యాధితో బాధపడు తున్నారు. విషయం తెలుసుకున్న గ్రామజనసేన నాయకులు ఔదార్యంతో స్పందించి పదివేల రూపాయలు నగదు సేకరించారు. మొత్తాన్ని గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు దగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇన్చార్జ్ సువర్ణ రాజు, మండల పార్టీ అధ్యక్షులు చోడసాని బాపిరాజు చేతుల మీదుగా బాధితులకు సహాయంతో పాటు, బియ్యం, కూరగాయలు అందజేశారు. సందర్భంగా సోమరాజు మాట్లాడుతూ ఈ సందర్భంగా సువర్ణరాజు మాట్లాడుతూ తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుని జనసైనికులు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి ముందుకు వస్తున్నారు. ఎవరికి ఏ ఆపద సంబంధించిన ముందుగా వచ్చి ఆదుకునేది జనసైనికులనని కొనియాడారు.ఈకార్యక్రమంలో ఐ టి కోఆర్డినేటర్ ఉన్నమట్ల సత్య కిరణ్,జనసేన మండల కార్యదర్శి కొత్తపల్లి హరిబాబు,జి వరుణ్ కుమార్,దొండపాటి బాబు,శ్రీనివాస్,లీలా గంగాధర్,జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే ధర్మరాజు





**పెన్ పవర్ - ఉంగుటూరు**
ఉంగుటూరు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉంగుటూరు శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి సీవీఏపి స్పెషల్ ఆఫీసర్ షాజ నాయక్, ఉంగుటూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన "పల్లె పల్లెకు పత్సమట్ల" కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యల పురోగతిని అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.
జీరో పావర్టీ - గ్రామ దత్తత కార్యక్రమం కింద ప్రతి మండలంలో ఒక దత్తత గ్రామాన్ని ఎంపిక చేసి, ఆ గ్రామ అవసరాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి శాఖ తన లక్ష్యాలు, సాధించిన ఫలితాలపై నివేదికను సమర్పించాలన్నారు.
పీజీఆర్ఎస్‌లో పెండింగ్‌లో ఉన్న పిర్యాదులను వేగంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏలూరు కాలువ పక్కన చేబ్రోలు నుండి ఉంగుటూరు వరకు వెదురు మొక్కల పెంపకానికి చర్యలు ప్రారంభించాలన్నారు. అలాగే పుంతల సర్వే, వెల్‌నెస్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది, ఔషధాల లభ్యత, భవనాల పరిస్థితి వంటి అంశాలపై అధికారులతో సమీక్షించారు.
అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతుల పరిస్థితిని మెరుగుపరచాలని, మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా జరిగిన నష్టంపై శాఖల వారీగా అంచనాలను వెంటనే సమర్పించాలని సూచించారు.
నియోజకవర్గ పరిధిలో రహదారులు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు మరియు అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలిస్తూ ఎమ్మెల్యే ధర్మరాజు అధికారులు సమన్వయంతో వేగంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

## నందీశ్వరుని చెవిలో కోరికలు విన్నవిస్తున్న సివిల్ సర్వీసెస్ అధికారి





**వై రామవరం, పెన్ పవర్,నవంబర్ 12:** గౌరమంద విశ్వేశ్వర స్వామి సన్నిధిలో ఉన్న నందీశ్వరుని చెవిలో మనసులో ఉన్న కోరికను విన్నవించుకుంటున్న సివిల్ సర్వీసెస్ అధికారి.
మండలంలో ఈనెల 10వ తేదీ నుండి పర్యటిస్తున్న 12మంది ట్రైని సివిల్ సర్వీసెస్ అధికారులు, మండలంలో ఉన్న ప్రసిద్ధ శైవ క్షేత్రాలను బుధవారం దర్శించారు. ట్రైనింగ్ లో భాగంగా మారుమూల ప్రాంతంలో ఉన్న గురబంధ విశ్వేశ్వర స్వామి శివాలయానికి జీపులో ప్రయాణించి గిరిజనుల ప్రయాణ అవస్థలను తెలుసుకున్నారు. రహదారి సౌకర్యం లేని గ్రామాలకు గిరిజనులు పడే కష్టాలను, అవస్థలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సివిల్ సర్వీసెస్ అధికారులు గౌరమంద విశ్వేశ్వర స్వామి ఆలయంలో ఉన్న శివలింగాన్ని దర్శించుకుని, గిరిజనులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే బాపన ఎంపీడీవో కే.బాపన్న దొర, వివిధ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, యార్లగడ్డ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు త్రిప్పి కొట్టాలి-వనిత






**గోపాలపురం,పెన్ పవర్, నవంబర్ 12**
ప్రభుత్వప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలు తిప్పి కొట్టాలని మాజీ మంత్రి, గోపాలపురం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తానేటి వనిత అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేట్ పరం చేయడానికి నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ ముఖ్య కేంద్రమైన గోపాలపురంలో బుధవారం వనిత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి జాతీయ రహదారి మీదుగా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి రెవెన్యూ అధికారులుకు పలు డిమాండ్ లతో కూ డిన వినతి పత్రము అందచేశారు.ఈ సందర్భంగా వనిత మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలే సింది అని ఎద్దేవా చేశారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన వైద్య కళాశాలలను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టి పేదలకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం పూనుకోవడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. రాష్ట్రంలో పేదలకు రక్షణ లేకుండా పోతుందని సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల, ద్వారకాతిరుమల మండలం చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీపీలు, జడ్పిటిసి సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గాయత్రి వెంకటేశ్వరావుని పరామర్శించిన మంత్రి కందుల దుర్గేష్



**కొవ్వూరు, పెన్ పవర్, నవంబర్ 12:**
ఇటీవల కాలంలో అనారోగ్యం కారణంగా హాస్పిటల్ లో చికిత్స పొంది వచ్చిన జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి గాయత్రి వెంకటేశ్వరరావుని కొవ్వూరు పట్టణంలోని తన స్వగృహం నందు మంత్రి కందుల దుర్గేష్ పరామర్శించడం జరిగింది. త్వరగా కోలుకోవాలని, మరల కొవ్వూరు నియోజవర్గంలో పార్టీ కోసం నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పిఏసీఎస్ చైర్మన్, కొవ్వూరు జనసేన పార్టీ మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు, చాగల్లు జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఉప్పులూరు చిరంజీవి, పశ్చిమ గోదావరి జిల్లా ప్రోగ్రామ్ కమిటీ మెంబర్ కల్లేపల్లి ప్రభాత్, బీసీ నాయకులు డిఎన్ఎల్ ప్రసాద్, ఏఎంసి డైరెక్టర్ గంగుమల్ల స్వామి, పట్టణ నాయకులు పోలిశెట్టి శివ, కోటే చంద్రరావు, బిజెపి నాయకులు గంద్రోతు పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి గూడు అందించాలన్న ఎన్టీఆర్ ఆశయ సాధనలో సీఎం చంద్రబాబు

### ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు





**కొవ్వూరు, పెన్ పవర్, నవంబర్ 12:**
పేదల సొంతింటి కల సాకారం అయ్యేలా చర్యలు వేగవంతం చేస్తున్నామని కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. కొవ్వూరు పట్టణంలోని 1వ వార్డు శ్రీరామకాలనీలో గృహ లబ్ధిదారులు యాదగిరి నూకరత్నం ఇంటి గృహప్రవేశం కార్యక్రమంలో ఆయన పాల్గొని తాళాలు అందజేశారు. అనంతరం గృహ లబ్ధిదారులకు ఇళ్ల పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు పేదల గృహ ప్రవేశాలు జరగడం చారిత్రాత్మక ఘట్టం అన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన(అర్బన్) పథకం కింద మన ఇల్లు%-%మన గౌరవం కార్యక్రమం ద్వారా ప్రతి అర్హత కలిగిన పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ఎన్టీఆర్ వారసత్వాన్ని కొనసాగిస్తూ, ప్రతి పేద వాడికి 'కూడు%-%గూడు%-%గుడ్డ' అందించాలనే ఆశయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పథకాలను రూపకల్పన చేశారని అన్నారు. కొవ్వూరు పట్టణ అర్బన్ పరిధిలో 2,826 ఇళ్ల నిర్మాణానికి రూ.40.21 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించిన వెంటనే నిర్మాణంలో ఉన్న ఇళ్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించి, కేవలం 16 నెలల్లో 3 లక్షల ఇళ్లు పూర్తిచేసి పేదలకు తాళాలు అందజేయడం చారిత్రాత్మక విజయమని చెప్పారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇళ్ల నిర్మాణం ఆగకుండా ప్రభుత్వం సంకల్పంతో ముందుకు సాగుతోందని వివరించారు.
కొవ్వూరు పట్టణం 1వ వార్డు శ్రీరామ కాలనీలో నివసిస్తున్న లబ్ధిదారు యాదగిరి నూకరత్నం మాట్లాడుతూ నా భర్త చనిపోయిన తర్వాత ఐదుగురు పిల్లలతో ఎంతో కష్టకాలం గడిపానని, వర్షం పడినప్పుడల్లా ఇంట్లో నీరు కారి ఇబ్బందులు పడ్డామన్నారు. కానీ ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయంతో ఇప్పుడు కొత్త ఇల్లు నిర్మించుకోగలిగానని, నేడు మా కొత్త ఇంట్లో గృహప్రవేశం జరగడంతో ఎంతో సంతోషంగా ఉందిని చెప్పారు. మా ఇల్లు ప్రారంభానికి శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, నాయకులు, అధికారులు వచ్చి ఆశీర్వదించడం నాకు ఎంతో ఆనందం కలిగించిందను, ఈ సంతోషకరమైన క్షణాన్ని అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకి, అధికారులు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ బావన రత్నకుమారి, మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, సత్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ డీఈఈ కె.ఎస్. చక్రవర్తి, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## వైసిపి శాంతి ర్యాలీని నివారించిన పోలీసులు





**అంబాజీపేట, పెన్ పవర్, నవంబర్ 12:**మండలం వై.యస్.అర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేట్ కరణను వ్యతిరిస్తూ గంగలకుర్రు మలుపువద్ద నిరసన వ్యక్తం చేసారు. అనంతరం తహశీల్దారు కార్యాలయం నందు వినతి సమర్పించుటకు పి. గన్నవరం వెళ్ళేందుకు శాంతి ర్యాలీని కూటమి ప్రభుత్వం పోలీస్ లతో అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో ర్యాలీ నిర్వహించడానికి అనుమతి లేదని సి.ఐ, ఎస్.ఐ.లు నాయకులు కార్యకర్తలు విరమింపచేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు విత్తనాల ఇంద్రశేఖర్, పి.కె రావు, జడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, ఎమ్.ఎమ్ శెట్టి, కొర్లపాటి కోటబాబు, కోట బేబీ రాణి, వడలి కృష్ణ మూర్తి,యలమిల్లి జై బాబు,అందే మూర్తి,కాంద్రేగుల గణేష్, గోసంగి కుమార్ స్వామి,శీలం మోహన్ రావ్, కోట హనుమంత్, కోట విజరాజు తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నెహ్రూ




**గోకవరం, పెన్ పవర్, నవంబరు 12 :** మండలంలోని గంగంపాలెం గ్రామంలో 40 సంవత్సరాలుగా కొండపోడు, సీలింగ్ భూమి వ్యవసాయం చేసుకుంటున్న పేద రైతులకు భూమి హక్కు కల్పించే విధంగా సుమారు 39 ఎకరాలకు సంబంధించి 56 మంది రైతులకు పట్టాదారులు పాస్ పుస్తకాలను బుధవారం ఎమ్మెల్యే , టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ పంపిణీ చేశారు. ఠాగూర్ పాలెం, గంగంపాలెం గ్రామంలో తాగునీటి సమస్యపై అధికారులతో మాట్లాడి ఈ సమస్యను వారం రోజుల్లోనే పరిష్కరించాలని పరిష్కార మార్గం కూడా తెలియజేశారు. అనంతరం గ్రామంలోని సమస్యలను గ్రామ నాయకులు సలాపు నల మహారాజు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించే దిశగా ప్రణాళికలు రూపొందించారు. గ్రామంలో నిర్మిస్తున్న శివాలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి నిధులు తీసుకొస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం, పుష్కర ప్రాజెక్టు చైర్మన్ లు ఉంగరాల రాము, అడబాల భాస్కరరావు, ఎస్వీఎస్ అప్పల రాజు, మండల టిడిపి అధ్యక్షులు పిల్లా చంటిబాబు, సర్పంచ్ దొడ్డి వెంకటలక్ష్మి నాగేశ్వరరావు, పాలూరి బోసు బాబు, గునిపే భరత్, సుంకవిల్లి రాజు, ఎస్ బాబు, మలిరెడ్డి సిరి, బదిరెడ్డి బాబి, గళ్ళ రాము, మండిగ గంగాధర్, నాగం వెంకటపతి, బొట్ట రామకృష్ణ, ఎమ్మార్వో, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ శ్రేణుల నిరసన







**పెన్ పవర్ - తాడేపల్లిగూడెం నవంబర్ 12:** కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ శ్రేణులు మంగళవారం భారీ స్థాయిలో నిరసన చేపట్టారు. తాడేపల్లిగూడెం ఆర్డీవో కార్యాలయం వద్ద మాజీ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వైసీపీ కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ, “ప్రస్తుత కూటమి ప్రభుత్వం పేద విద్యార్థుల ఆశలను చిద్రము చేసే విధంగా ప్రవర్తిస్తోంది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీలను ఆమోదింపజేయడం పేదలకు పెద్ద వరమని” అన్నారు. ఐదు కాలేజీలు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, మిగతావి నిర్మాణ దశలో ఉన్నాయని గుర్తు చేశారు.

ప్రభుత్వ కాలేజీలను పీపీపీ మోడ్‌లో ప్రైవేటీకరణ చేయడం ద్వారా పేదలకు అందాల్సిన ఉచిత వైద్య సేవలు, ఉచిత వైద్య విద్యను దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు. “ఇది ప్రజావ్యతిరేక చర్య. ఈ కూటమి ప్రభుత్వం కోట్లు కొట్టుకునే పాలన నడుపుతోంది” అని మండిపడ్డారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై కూడా ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. “సనాతన ధర్మం అని మాట్లాడే పవన్ కళ్యాణ్ ఇప్పుడు మౌనంగా ఉన్నారు. మీ ప్రభుత్వంలోని వ్యక్తి రెండు లక్షల కిలోల గోమాంసం ఎగుమతికి సిద్ధమవుతుంటే మీరు ఏం చేస్తున్నారు?” అని ప్రశ్నించారు.

“పవన్ కళ్యాణ్‌కు ప్రజా సమస్యలంటే ఆసక్తి లేదు. హైదరాబాద్‌లో బ్రేక్‌ఫాస్ట్, తిరుపతిలో లంచ్, మళ్లీ హైదరాబాద్‌లో డిన్నర్ ః ఇదే ఆయన దినచర్య” అంటూ ఎద్దేవా చేశారు.

ప్రజల పక్షాన నిలబడి వైసీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం అడ్డుకోవడం ప్రజలే చూసే రోజు రానుందని హెచ్చరించారు.



# కడపలో జరుగు సిపిఐ(యమ్‌యల్) లిబరేషన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.






**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్12**: ఈనెల 6 , 7 తేదీలలో కడపలో జరుగు సిపిఐ (ఎమ్. ఎల్) లిబరేషన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు వి. రవిశంకర్ అన్నారు. స్థానిక ఎన్ కన్వెన్షన్ హాల్లో సిపిఐ (యమ్.యల్) లిబరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర కార్యదర్శి బుగతా బంగార్రావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. దీనికి

ముఖ్య అతిథిగా పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు వి.శంకర్ విచ్చేశారు. డిసెంబర్ 6,7 తేదీలలో కడపలో జరుగు పార్టీ రాష్ట్ర 9వ మహాసభల ఏర్పాట్లు, రాజకీయ తీర్మానాల రూపకల్పన, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, ప్రజా పోరాటాల దిశ తదితర అంశాలపై నవంబర్ 11,12 తేదీలలో విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ వి. శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలు పార్టీ జీవనంలో అత్యంత ప్రాధాన్యమైన ఘట్టమని, ఈ మహాసభల ద్వారా పార్టీ గతకాలపు పోరాటాలను సమీక్షించుకొని, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు. పార్టీ ప్రతి స్థాయిలో జిల్లా, మండల, గ్రామ, విద్యార్థి %-% యువజన, మహిళా, కార్మిక, రైతు సంఘాలలో మహాసభలకు సన్నాహాలు చురుకుగా జరగాలని అన్నారు. రాష్ట్రంలో ప్రజల జీవన స్థాయిపై తీవ్ర ప్రభావం చూపుతున్న నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం, విద్య ఆరోగ్య రంగాల పతనం, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ వంటి అంశాలపై పార్టీ విస్తృత ప్రజా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య హక్కుల రక్షణ, సామాజిక న్యాయం, మహిళల భద్రత వంటి అంశాలను ప్రధాన చర్చనీయ అంశాలుగా రాష్ట్ర మహాసభల్లో ముందుకు తేవాలని అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో వామపక్ష శక్తుల ఐక్యత అత్యవసరమని, ప్రజా ఉద్యమాల ద్వారా ప్రత్యామ్నాయ రాజకీయ ధోరణిని బలపరచాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చౌరవ చూపితేనే సంపద సృష్టి



- జిల్లా పరిషత్ సీఈవో శ్రీహరి
- చెత్త సేకరణ పై గుడివాకులంక ప్రజలకు అవగాహన

**ఏలూరు నవంబర్ 12 పెన్ పవర్:** స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఏలూరు రూరల్ మండలంలోని పలు గ్రామాలలో రూ.8 లక్షల నుంచి 14 లక్షల వ్యయంతో ప్రభుత్వం సంపద కేంద్రాలను నిర్మించిందని, అయితే ప్రజలు నాయకులు సిబ్బంది చొరవ చూపిచనే సంపద సృష్టి జరుగుతుందని జడ్పీ సీఈవో శ్రీహరి అన్నారు. గ్రామంలో ఇళ్లల్లో పొడి చెత్త ,తడి చెత్తను వేరువేరుగా పారిశుధ్య కార్మికులకు అందించే విషయంలో పంచాయతీ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. బుధవారం గుడివాడ లంక గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సేకరించిన చెత్తను, కేంద్రాలకు సంపద కేంద్రాలకు తరలించేందుకు పారిశుధ్య కార్మికులను, హరిత రాయబారులను నియమించిందని,కృత్రిమ ఎరువుల తయారీకి ప్రభుత్వం యంత్రాలను ఏర్పాటు చేసిందని, సేకరించిన తడి పొడి చెత్త నుంచి వర్మీ కంపోస్ట్ తయారు చేసి రైతులకు విక్రయించి,సంపద సృష్టించేందుకు కూటమి ప్రభుత్వం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు ప్రాంతాలను ఆయన పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఏలూరు ఎంపీడీవో నాగరాజు కుమారి,ఆర్డిఓ శ్రీనివాస్ కూటమి నాయకులు

ఘంటసాల నాగరాజు దొరబాబు, సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై గర్జన




**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 12 :** ప్రభుత్వ కొత్త మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ ప్రజా ఉద్యమం పేరిట బుధవారం పెద్దాపురం పట్టణంలో వైయస్ఆర్సీపీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు పెద్దాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్య విద్యను, నిరుపేదలకు మల్టీ స్పెషాలిటీ వైద్యాన్ని మరింత చేరువ చేసేందుకు వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాడు ఒకేసారి 17 కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని, ఆయన హయాంలోనే ఐదు మెడికల్ కాలేజీలు ప్రారంభమై అడ్మిషన్లు కూడా కొనసాగాయన్నారు. కానీ నేడు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఒక్కటంటే ఒక్క మెడికల్ కాలేజీ కూడా ఏర్పాటు చేయకుండా రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన 10 మెడికల్ కాలేజీలను పీపీపీ విధానం అంటూ ప్రైవేటుపరం చేసేందుకు ప్రభుత్వ పెద్దలు సిద్ధమయ్యారని, ప్రజల ఆస్తులను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకే పీపీపీ పేరుతో కుట్ర చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ డీటీ ఎం.వి.వి. భానుకుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నెక్కంటి సాయి ప్రసాద్, బొడ్డు తులసి మంగతాయారు, ఏలేటి అనంతలక్ష్మి, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# గోష్పాద క్షేత్రంలో పవిత్ర గోదావరి మాతకు హారతి - పటిష్ట ఏర్పాట్లు పూర్తి




**కొవ్వూరు, పెన్ పవర్, నవంబర్ 12:**
గోష్పాద క్షేత్రంలో పవిత్ర గోదావరి మాతకు హారతి నిర్వహణకు అన్ని పటిష్ఠ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత తెలిపారు. బుధవారం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో టీటీడీ దాససాహిత్య ప్రాజెక్ట్ విశేషాధికారి ఆనంద తీర్థాచార్యతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అక్టోబర్ 27న జరగాల్సిన గోదావరి హారతి మొంథా తుఫాన్ కారణంగా వాయిదా పడినందున, నవంబర్ 14వ తేదీ శుక్రవారం సాయంత్రం గోదావరి హారతి వైభవంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్, పోలీసు, ఇరిగేషన్, వైద్య, ఆర్ అండ్ బి శాఖాధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. త్రాగునీటి సదుపాయం, లైటింగ్, బారికేటింగ్, ట్రాఫిక్ నియంత్రణ, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. గజ ఈత్తుగాళ్లు, 15 బోట్లు, వాటికి సంబంధించిన టీషర్టు కూడా మత్స్యశాఖ ఆధ్వర్యంలో సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. దాస సాహిత్య ప్రాజెక్ట్ విశేషాధికారి ఆనంద తీర్థాచార్య మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం సౌజన్యంతో గత 15 సంవత్సరాలుగా గోదావరి హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి సాయంత్రం 4.30 గంటల నుండి 7.30 గంటల వరకు సంకీర్తన, సాంస్కృతిక కార్యక్రమాలు, వెంకటేశ్వర స్వామి పూజలు, అనంతరం రాత్రి 7 గంటలకు గోదావరి హారతి నిర్వహిస్తామని చెప్పారు. నాగ హారతి, నక్షత్ర హారతి, కుంభ హారతులు ఈ సందర్భంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ దేవ కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజానగరం నియోజకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం..

- మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీలు..
- బొడ్డు కు రైతు నాగలి(అరక) బహుకరణ పుప్పాల వెంకటరత్నం..



**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 12:** రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మండల, కస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీలు ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బుధవారం సాయంత్రం బూరుగుపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ వివిధ విభాగాలకు నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. కోరుకొండ మండల చెందిన సీనియర్ నాయకుడు పుప్పాల వెంకటరత్నం ను రాజనగర్ నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షుడిగా ఎన్నుకోబడినందుకు ఆయనకు పలువురు చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా రాజానగర నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు పుప్పాల వెంకటరత్నం నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులకు చిరు సత్కారం చేశారు. పుప్పాల వెంకటరత్నం రాజానగర నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర కార్యదర్శి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి కి రైతు ప్రోత్సాహక నాగలి ( అరక) బహుకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తనకర నాగేశ్వరరావు, కంటే కేశ్వర రావు, బదిరెడ్డి రాజా, దూది కాంతారావు, గంగిశెట్టి చంటిబాబు, వంకా మల్లిబాబు, నూనె వెంకన్న,మార్ని రాము, పీత శ్రీను,మాత ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం గర్వించదగ్గ మహెూన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.

ప్రత్తిపాడు వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.



**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్12**: ప్రపంచం గర్వించదగ్గ మహెూన్నత వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మండల కేంద్రమైన కిర్లంపూడి కాపుల వీధి రామాలయం వద్ద ఎనిమిది సంవత్సరాల క్రితం మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేసి చరిత్ర సృష్టించారు. విగ్రహం ఏర్పాటుచేసి 8 సంవత్సరాలు పూర్తిచేసుకుని 9 వ సంవత్సరంలోకి అడుగు పెడుతుండడంతో మాజీ మంత్రి ముద్రగడ తనయుడు, ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు కాపుల వీధి రామాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వర్గాలకే కాక దేశంలో అన్ని వర్గాలకు మేలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,బీసీ, నాయకులతోపాటు ఏనుగు విధి రామాలయం కమిటీ పెద్దలు పాల్గొన్నారు.



# వరి కోతలపై రైతులకు అవగాహన.



**కె గంగవరం పెన్ పవర్ నవంబర్ 12:** కే గంగవరం మండలంలోని అద్దంపల్లి మరియు విలాస గంగవరం గ్రామాల్లో బుధవారం“పొలం పిలుస్తుంది” కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి కోతల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కోత అనంతరం వరి మూడులను ఎట్టి పరిస్థితుల్లోనూ అగ్నితో కాల్చరాదని, అలా చేస్తే భూమిలోని సూక్ష్మజీవులు నశించి భూసారం తగ్గిపోతుందని తెలిపారు. రైతులు పర్యావరణానికి అనుకూలమైన పద్ధతులను అవలంబించాలన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పెదకాపు, విఏఏ భవాని, రైతులు పాల్గొన్నారు.

# పోలీసు సేవల బలోపేతానికి ఎంపీ ఉదయశ్రీనివాస్ ముందడుగు

* రూ.36 లక్షల విలువైన వాహనాలను జిల్లా పోలీసులకు అందజేత





**కాకినాడ, నవంబర్ 12 పెన్ పవర్:**ప్రజా భద్రత, శాంతి పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న పోలీసు శాఖకు బలాన్ని చేకూర్చేందుకు కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయశ్రీనివాస్ విశేష సహకారం అందించారు. తన ఎంపీ స్థానిక అభివృద్ధి నిధుల (ఎంపీ లాడ్స్) ద్వారా రూ.36 లక్షల విలువైన నాలుగు టియూవీ వాహనాలను కాకినాడ జిల్లా పోలీసు శాఖకు అందజేశారు. ఈ వాహనాల అందజేత కార్యక్రమం కాకినాడలో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్,ఏఎస్పీ దేవరాజ్ మనీష్ పాటిల్ , అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ కె.వి. సత్యనారాయణ, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, ఎన్టిఆర్ఐ వెంకట్రావు, ఐటీ కోర్ సిఐ డి. దుర్గా శేఖర్ రెడ్డి, టౌన్ సిఐలు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయశ్రీనివాస్ మాట్లాడుతూ "ప్రజా భద్రత పోలీసు శాఖ బాధ్యత అయినప్పటికీ, దానికి మద్దతు ఇవ్వడం ప్రజా ప్రతినిధుల కర్తవ్యం. ఈ వాహనాలు పోలీసు శాఖ కార్యకలాపాలకు మరింత వేగం, శక్తిని అందిస్తాయి," అన్నారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ పోలీసు శాఖ తరపున ఎంపీకి కృతజ్ఞతలు తెలుపుతూ, "వాహనాల సమకూర్పుతో సంఘటన స్థలాలకు తక్షణమే చేరుకునే సౌకర్యం కలుగుతుంది. నేర నిరోధక చర్యలు వేగవంతం అవుతాయి," అన్నారు. ఈ వాహనాల అందజేతతో కాకినాడ జిల్లా పోలీసు యంత్రాంగం మరింత సమర్థవంతంగా పనిచేసి, ప్రజల భద్రత,శాంతి పరిరక్షణలో కొత్త స్థాయికి చేరుకుంటుందని అధికారులు పేర్కొన్నారు.

# కార్తీక వనభోజనాలలో సివిల్ సర్వీసెస్ అధికారులు గిరిజనలు





**వై రామవరం, పెన్ పవర్,నవంబర్ 12:** మండలంలోని పూతి గుంటలో స్వయంభుగా వెలసిన శ్రీ ఉబ్బలింగేశ్వర స్వామి శివాలయం వద్ద బుధవారం సివిల్ సర్వీసెస్ అధికారులు, గిరిజనులు,ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

మండలంలో గత మూడు రోజులుగా వివిధ అంశాలపై అధ్యయనం చేసిన ట్రైనీ సివిల్ సర్వీసెస్ అధికారులు బుధవారం పూతిగుంట శివాలయం వద్ద కార్తీక వనభోజనాలు చేశారు. వీరితోపాటు గిరిజనులు ప్రభుత్వ ఉద్యోగులు వనభోజనాలలో పాల్గొన్నారు. పూతిగుంట శివాలయం వద్దన్న వాటర్ ఫాల్స్ ను సందర్శించి ఆనందం వ్యక్తం చేశారు. వై.రామవరం నుండి పూతిగుంట శివాలయం వరకు మోటార్ సైకిల్ లపై బయలుదేరి వెళ్ళి, తిరిగి వచ్చారు. 12 మంది సివిల్ సర్వీసెస్ అధికారులు బైకులపై వెళ్లడం సెక్యూరిటీ పరంగా అభ్యంతరమైనా అధికారులు ముందు వెనుక వాహనాలతో ఫాలో అవ్వడం జరిగింది.

# నగర వైసిపి ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణను ఆపాలని ర్యాలీ





* చంద్రబాబు నరకాసుర చరిత్ర కట్ అవుట్ ను ఉద్రిక్తత నడుమ స్వాధీనం చేసుకున్న పోలీసులు
* పెద్ద ఎత్తున హాజరైన ఆందోళనకారులు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 12**:రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ నగర వైసిపి శాఖ ఆధ్వర్యంలో బుధవారం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మాజీ ఎంపీ, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో జరిగింది.
ఈ ర్యాలీలో పాల్గొన్న నిరసనకారులు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కాపాడండి
పేద విద్యార్థులకు వైద్య విద్యను అందించండి, వైద్య కళాశాలల ప్రైవేటీకరణను విరమించుకోవాలని, కూటమి ప్రభుత్వం రాజీనామా చేయాలని ప్ల కార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు.
స్థానిక కంభాల చెరువు వద్ద నున్న మహాత్మా గాంధీ విగ్రహానికి భరత్ రామ్ వినతిపత్రం అందజేసి అనంతరం ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ దేవి చౌక్, లక్ష్మి వారి పేట ,గోకవరం బస్టాండు మీదుగా ఆర్డీవో కార్యాలయానికి చేరుకుంది. ర్యాలీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రావణాసురుడు క్యారీ కేచర్ కట్ అవుట్ లను నిరసన కారులు ప్రదర్శించారు. దాంతో పోలీసులు వాటిని స్వాధీనం చేసుకోవడంలో భాగంగా పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య ఉద్రిక్త పరిస్థితి నెలకొనగా ,చివరకు పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు.
ఈ సందర్భంగా భరత్ రామ్ మీడియాతో మాట్లాడుతూ ,ప్రతిభ కలిగిన పేద విద్యార్థుల డాక్టర్లు అవ్వాలన్న ఆశలను నాశనం చేసే ప్రయత్నంలో చంద్రబాబు ప్రభుత్వం కుట్ర చేస్తుందని విమర్శించారు. లక్షల కోట్ల రూపాయల తో రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టిస్తున్నానని చెప్పే చంద్రబాబు నాయుడు వైద్య కళాశాలల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సంస్థల సహకారంతో ఎనిమిది వేల కోట్ల నిధులతో నిర్మించలేరా అని ప్రశ్నించారు. కేవలం ప్రైవేటు వ్యక్తులకు ధారాధత్నం చేయడం కోసమే పేదలకు ప్రభుత్వ వైద్య కళాశాలలను దూరం చేస్తున్నారని విమర్శించారు. జగనన్న హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించిన 17 మెడికల్ కాలేజీలను కాపాడుకుందామని నేటి యువతకు ,ప్రజా సంఘాలకు పిలుపునిచ్చారు. ప్రైవేటీకరణ ఆలోచన చంద్రబాబు విరమించేదాక జగనన్న పార్టీ పోరాటం ఆగదని అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ ర్యాలీలో వైసీపీ నాయకులు వాసంశెట్టి గంగాధర్ రావు, లక్ష్మీ , మార్తి నాగేశ్వరావు, మార్గాన్ని సురేష్, సప్ప ఆదినారాయణ, పద్మావతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు పాల్గొన్నారు

# అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు

దేవరపల్లిలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రజాప్రతినిధి



**రావులపాలెం పెన్ పవర్ నవంబర్ 12:** రావులపాలెం మండలం దేవరపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన అగ్నిప్రమాదంలో పట్టా రాంబాబుకు చెందిన పెంకుటిల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో కుటుంబానికి భారీ నష్టం జరిగింది. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు బుధవారం దేవరపల్లికి చేరుకున్నారు. ఆయన బాధిత కుటుంబ సభ్యులకు బియ్యం బస్తా, ఆర్థిక సాయం అందజేసి ధైర్యం చెప్పారు. ఇంటి పునర్నిర్మాణానికి ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. గ్రామ ప్రజలు, కార్యకర్తలు ఎమ్మెల్యే స్పందనను అభినందించారు.

# పంట కోత ప్రయోగం దిగుబడి అంచనా వేయొచ్చు-ఏసుబాబు



**గోపాలపురం,పెన్ పవర్, నవంబర్ 12:**పంట కోత ప్రయోగంతో దేశ రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను అంచనా వేయవచ్చునని మండల వ్యవసాయ అధికారి ఏసుబాబు అన్నారు. గోపాలపురానికి చెందిన చెరకు రైతు కుప్పాల శ్రీనివాసరెడ్డి పొలంలో బుదవారం వ్యవసాయ అధికారులు పంటకోత ప్రయోగాన్ని ప్రయోగాత్మకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఏసుబాబు మాట్లాడుతూ పంట కోత ప్రయోగం చేయడం ద్వారా చెరకులో 2003 వి 46 అనే రకం పంట కోత ప్రయోగంతో ఎకరాకి 34 టన్నులు దిగుబడి వస్తుందని అన్నారు. మండలంలో 48 వరి కోత ప్రయోగాలు , చెరకు 6, మినుము 6 పంట కోత ప్రయోగాలు చేయడం జరిగిందన్నారు. రైతులు పంట కోత ప్రయోగాలకు సంబంధించి సూచనలు సలహాలు కావాల్సి వస్తే వ్యవసాయ శాఖ అధికారులు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ జోడాల.వెంకటేశ్వరరావు, కొవ్వూరు ఆర్డీవో కార్యాలయ ఉప గణాంకధికారినీ జయ భారతి, వ్యవసాయ సహాయకులు సత్తార్ జానీ, రాజు తదితరులు ఉన్నారు

# న్యుమోనియా వ్యాధి పై అవగాహన



**అంబాజీపేట, పెన్ పవర్, నవంబర్12:**ప్రపంచ న్యుమోనియా దినోత్సవ సందర్భంగా మాచవరం సచివాలయం-4 లో తల్లిదండ్రులకు న్యూ మోనియా, పిసివి క్లీనిక్ పై అవగాహన కల్పించారు. అంబాజీపేట ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. పిల్లలకు టీకాలు అయిదు సం.లలోపు పిల్లల తల్లి తండ్రులకు అవగాహన కల్పించారు. అయిదు సంవత్సరాల తక్కువ వయస్సు ఉన్నవారికి న్యుమోనియా వ్యాధి బారనపడుతున్నారని ఎమ్.పిడివో. మమత అన్నారు. ప్రతీ సంవత్సరం ప్రభుత్వం న్యుమోనియా వ్యాధి నివరణ చర్యలు చేపడుతూ అవగాహన కల్పించి నివారణ చికిత్స చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతీ ఏడాది నవంబర్ 12 నుండి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు ప్రచారం నిర్వహిచడం జరుగుతుందని సిహెచ్ వో బి. అప్పారావు వివరించారు. ఈ కార్యక్రమం లోఎం. అర్జమ్మ, ఏఎన్ ఎం, ఆశాలు పాల్గొన్నారు

# సొంతింటి కలను సాకారం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

77 మందికి గృహ మంజూరు పత్రాలు అందజేసిన మంత్రి సుభాష్





**రామచంద్రపురం, నవంబర్ 12 పెన్ పవర్:**పేదవారి సొంతింటి కలను నిజం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. బుధవారం సాయంత్రం మంత్రి క్యాంపు కార్యాలయంలో పీఎంఏవై అర్బన్ పథకం కింద లబ్ధిదారులైన 77 మందికి గృహ మంజూరు పత్రాలను మంత్రి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఆర్డీవో అఖిల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ"2029 నాటికి రాష్ట్రంలో గృహాలు లేని కుటుంబం ఉండకూడదనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. పేదవారికి సొంత గృహాలు కల్పించడం ప్రభుత్వ ధ్యేయం," అన్నారు. గృహ నిర్మాణానికి గాను రూ. 2.50 లక్షలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. గృహ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, మంత్రి సుభాష్‌కు మరియు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ ఎం.వి. నరసింహారావు, ఈఈ వెంకటరమణ, డీఈ రాంబాబు, ఆర్డీవో అఖిల, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, పట్టణ టిడిపి అధ్యక్షుడు ఉండవెల్లి శివ, ఉపాధ్యక్షుడు చందమామ వాసు, గరికపాటి సూర్యనారాయణ, మేడిశెట్టి సూర్యనారాయణ, కట్ట నాగేశ్వరరావు, కంచుమర్తి బాబురావు, నారపురెడ్డి బలరాం, బళ్ళ శివ, అల్లం శ్రీను, బరకాటి రాంబాబు, పొనగల చంటి, పుల్లల దత్తాత్రేయ, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. పేదవారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి పేదవాడు సొంత ఇంటి తలుపులు తెరవగల రోజు దూరం లేదని మంత్రి సుభాష్ నమ్మకం వ్యక్తం చేశారు.

# జొన్నాడలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 12:**మండలంలోని జొన్నాడ పిఏసిఎస్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ మేడపాటి రామారెడ్డి బుధవారం త్రిసభ్య కమిటీ సభ్యులు రేలంగి సత్యనారాయణ, యాళ్ల చంద్రశేఖర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీలో ధాన్యం కొనుగోలు పారదర్శకంగా జరుగుతాయని రైతులు తమ పండించిన పంటలను సొసైటీ ద్వారా విక్రయించుకోవాలని సూచించారు. రైతులకు ఇతరత్రా అనుమానాలు ఏమైనా ఉంటే విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈవో ముత్యం రత్తయ్య, టిడిపి నేతలు తాడి శ్రీనివాస్ రెడ్డి, గొడవర్తి బాబి, నామాల సూరిబాబు, పడాల శివ శ్రీనివాస్ రెడ్డి, భావన శ్రీనివాస్, అయినవిల్లి సత్తిబాబు గౌడ్, చింతలపూడి శ్రీనివాస్, రైతులు తాడి రామచంద్రారెడ్డి, తాడి వెంకట కృష్ణారెడ్డి, వైట్ల శ్రీను, తాడి సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## రూరల్ లో వైసీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ





**రాజమహేంద్రవరం పెన్ పవర్ ,నవంబర్ 12**
రాష్ట్రంలో మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్సీపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమం లో భాగంగా రూరల్ నియోజకవర్గంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ వైసిపి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ ర్యాలీ బొమ్మూరు పార్టీ కార్యాలయం నుండి జిల్లా కలెక్టరేటు కు చేరింది. ఈ మేరకు కలెక్టరేట్లో వినతి పత్రం అందజేశారు. అనంతరం మాజీ మంత్రి చెల్లుబోయిన మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు ఎన్నికలు ముందు ఎన్నో అబద్ధాలు ఆడి అధికారంలోకి వచ్చారని, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేవని చంద్రబాబు ప్రభుత్వం చెప్పడం అబద్ధమని, ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడానికే చంద్రబాబు నాయుడు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. ప్రజలను మోసగించడం చంద్రబాబు నైజం అని, ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ ఆపేంతవరకు నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని అన్నారు పేద విద్యార్థుల భవిష్యత్తు, పేద ప్రజల వైద్య, ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ప్రైవేటు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల సీనియర్ నాయకులు, ఏపీ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్పర్సన్, రుడా చైర్పర్సన్ మేడపాటి షర్మిళ రెడ్డి, డాక్టర్ గూడూరు శ్రీనివాసు, వెంకటరావు, బొమ్మ్యా శ్రీను, రావిపాటి రామచంద్ర రావు, సత్యప్రియ, రాహుల్ , బూడిద శరత్ కుమార్ ఎస్.కె షరీఫ్ ఎస్సీ కాటం సంజయ్ కాంత్ సుబ్బారెడ్డి నానికార్యకర్తలు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామోద్యోగ్ వికాస్ యోజనపై అవగాహన సదస్సు.




**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 12:**చేతి వృత్తి ద్వారా మహిళలు ఉపాధి పొందుతూ ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చునని ఏపీ కెవిఐసి డైరెక్టర్ డాక్టర్ ఎస్.గ్రీప్ అన్నారు. మండలంలోని జొన్నాడలో ఫుడ్ ప్రాసెసింగ్ క్లస్టర్ చైర్మన్ ఏం.రాజబాబు అధ్యక్షతన బుధవారం గ్రామోద్యోగ్ వికాస్ యోజన పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా కెవిఐసి అసిస్టెంట్ డైరెక్టర్ రహమ్ తుల్లా, లీడ్ జిల్లా మేనేజర్ కేశవ వర్మ (యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా), జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఏపివి మాధవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పరిశ్రమల ప్రోత్సాహం, అభివృద్ధి కొరకు గ్రామోద్యోగ్ వికాస్ యోజన పథకాన్ని అమలు చేస్తున్నారని, ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ ద్వారా దేశవ్యాప్తంగా ఉమ్మడి సౌకర్యాలు, సాంకేతిక, అదునికికరణ, శిక్షణ మెదలైన వాటిని అందిస్తుందన్నారు. దీనిలో భాగంగా మహిళలకు శిక్షణ సాధనాలను అందించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాన్ని అర్హులైన వ్యక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం కెవిఐసి నోడల్ అధికారి డి. సుబ్రమణ్యం, ఉప సర్పంచ్ ఎన్.నాగమోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సిర్రా రంజిత హత్య ఘటనపై రామచంద్రపురంలో ఆగ్రహం




- **విద్యార్థి, దళిత, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన**
- **హంతకుడికి కఠిన శిక్ష విధించాలంటూ నినాదాలు**

**రామచంద్రపురం, పెన్ పవర్, నవంబర్ 12:**
రామచంద్రపురం పట్టణంలోని భాష్యం స్కూల్లో ఐదో తరగతి చదువుతున్న చిన్నారి సిర్రా రంజిత (9)ను క్రూరంగా హత్య చేసిన నిందితుడు పెయ్యల వీర వెంకట శ్రీనివాస్‌కు కఠిన శిక్ష విధించా లంటూ విద్యార్థి సంఘాలు, దళిత సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం రామచంద్రపురంలో భారీ ప్రదర్శన జరిగింది. ఈ నెల 4వ తేదీన చోటుచేసుకున్న ఈ దారుణ ఘటన రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేకెత్తించింది. చిన్నారిని ఇంటి వద్దే కొట్టి, చున్నీతో మెడ బిగించి హత్య చేసి, ఆత్మహత్యగా కప్పిపుచ్చే ప్రయత్నం చేసిన నిందితుడి క్రూరత్వం మనుష్యత్వాన్నే సిగ్గుపడేలా చేసింది. ప్రదర్శనకు ముందు చిన్నారి కుటుంబ సభ్యులు ు సిర్రా సునీత, సిర్రా రాజు, సిర్రా సురేష్ ుతో పాటు ప్రజాసంఘాల నాయకులు రంజితకు నివాళులు అర్పించారు. అనంతరం రాజుగారు కోట నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ సిర్రా సురేష్, పీడీఎస్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ, కాటే సుబ్రహ్మణ్యం, కొండేపూడి ఉదయ్ కుమార్, దూళి జయరాజు, ఖండవల్లి శ్రీనివాస్, సిర్రా రాజ్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ "రంజిత హత్య మానవత్వానికి నల్ల చెరుపు. నిందితుడికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపి గరిష్ట శిక్ష విధించాలి. బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించాలి," అని డిమాండ్ చేశారు. అలాగే చిన్నారుల భద్రత కోసం ప్రతి పాఠశాలలో సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బంది పర్యవేక్షణ తప్పనిసరిగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాగాపు అమ్మి రాజు , షేక్ ఆలీ (బీఎస్పీ ఉపాధ్యక్షుడు), ఐఎఫ్టియు నాయకులు చింతా రాజారెడ్డి, ఉంద్రు కార్తీక్, ఎమ్మార్పీఎస్ నాయకులు మందపల్లి చిట్టిబాబు, దోమ్మలపాటి సత్యనారాయణ, చంద్రమళ్ళ దొరబాబు, జనసేన నాయకులు దార్ల జాను తదితరులు పాల్గొన్నారు. భాష్యం స్కూల్, వికాస్ జూనియర్ కాలేజీ, మోడరన్ కాలేజీ, సెయింట్ అన్ గ్లోరియా విద్యాసంస్థల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థి, దళిత, ప్రజాసంఘాల నాయకులు "సిర్రా రంజితకు పూర్తి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం" అని ప్రకటించారు.

## గ్రామ అభివృద్ధి చేస్తే జేబుకు చిల్లేనా

### సింగవరం గ్రామ సర్పంచ్ ఆవేదన



**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 12:**పల్లెల్లో సమగ్ర గ్రామాభివృద్ధి చేసి గ్రామాలను సస్యశ్యామలంగా చేయాలని ఉద్దేశంతో పలు అభివృద్ధి అమలు చేసిన సంబంధించిన పనులకు బిల్లులు రావడం లేదు అంటూ సింగవరం సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని సింగవరం గ్రామ పంచాయతీ పరిధిలోని నిధులు ఉన్న ఇన్చార్జి కార్యదర్శులతో పాలన సాగిస్తూ అప్పు చేసి పనులు చేస్తున్నామని నిధులు ఉన్న ఇంచార్జ్ కార్యదర్శి డిజిటల్ అసిస్టెంట్ బిల్లులు పెట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఎన్నిసార్లు విన్నవించుకున్నా పెడ చెవిన పెడుతున్నారని, గ్రామాలను అభివృద్ధి చేసి జేబుకు చిల్లు పెట్టుకోవాల్సి వస్తుందని సింగవరం గ్రామ సర్పంచ్ సంగన చిన పోసియ్య పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేసినందుకు సంతోష పడాలో అందుకు చేసిన ఖర్చులకు బిల్లులు సకాలంలో రాకపోవడంతో బాధపడాలో అర్థం కాని అయోమయ పరిస్థితిలో ఉన్నానని పరిస్థితి ఉందని మొత్తుకుంటున్నారు. చేసిన పనులకు బిల్లులు మంజూరు చేయవలసిందిగా ఆయన కోరుతున్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు వాదా లకుంట విద్యార్థులు-విజయ్ కుమార్



**గోపాలపురం,పెన్ పవర్, నవంబర్ 12**
రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు మండలంలోని వాదాలకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ తెలిపారు.
ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఫుట్ బాల్ అండర్ 14,17 బాల బాలికల పోటీలు పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవరపల్లిలో జరిగాయి అన్నారు. ఈ పోటీలలో వాదాలకుంట జిల్లా పరిషత్ హై స్కూల్ చెందిన 9 మంది విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ తెలిపారు. అండర్ 14 విభాగం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు చిత్తూరు జిల్లా పుంగనూరులో , అండర్ 17 విభాగంలో ఎంపికైన వారు పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగే రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలలో జిల్లా తరఫున పాల్గొంటున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయి పోటీల్లోవిజేతగా నిలిచిన రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనతొమ్మిది మంది విద్యార్థిని విద్యార్థులను వారికి తర్ఫీదునిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు ఓం ఫణినీ ఉపాధ్యాయులు జగదీష్ ,సురేష్, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు అభినందించారు.

## స్కూల్ విద్యార్థుల సమస్యను వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యే బొలిశెట్టి





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 12:**పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గం పరిధిలోని పెంటపాడు మండలం చింతపల్లి గ్రామంలో పల్లెబాట కార్యక్రమం సందర్భంగా తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వివిధ అర్జీలను స్వీకరించారు.
ఈ సందర్భంగా చింతపల్లి గ్రామానికి చెందిన విద్యార్థినిలు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌ను కలసి, తాము ఉంగుటూరు నియోజకవర్గంలోని గణపవరం మండలం కాశిపాడు గ్రామంలోని మండల పరిషత్ మరియు జిల్లా పరిషత్ పాఠశాలల్లో చదువుకుంటున్నామని, అక్కడ భోజన నాణ్యత సరిగా లేదని ఫిర్యాదు చేశారు.
విద్యార్థినిల సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఉంగుటూరు ఎమ్మెల్యే పచ్చమట్ల ధర్మరాజుతో మర్యాదపూర్వకంగా మాట్లాడి, జిల్లా కలెక్టర్‌తో సమన్వయం చేశారు. గురువారం నుండి ఆయా పాఠశాలలకు వెంకటరమణగూడెంలో గల భారతీయ విద్యా భవన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నుండి మధుర అన్నం పంపించవలసిందిగా ఆదేశాలు జారీ చేయించారు.
ఈ చర్యతో విద్యార్థినిల సమస్యకు వెంటనే పరిష్కారం లభించింది. కార్యక్రమంలో పెంటపాడు మండల జనసేన పార్టీ అధ్యక్షులు పుల్లా బాబి, గ్రామ సర్పంచ్, మండల అధికారులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు యర్రంశెట్టి సత్యనారాయణ కన్నుమూత.



**కె గంగవరం పెన్ పవర్ నవంబర్ 12:** వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు,కే గంగవరం మండలం ఊడిముడి గ్రామ మాజీ సర్పంచ్ యర్రంశెట్టి సత్యనారాయణ బుధవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మరణవార్త తెలిసి స్థానికంగా శోకసంద్రం నెలకొంది. రామచంద్రపురం వైఎస్ఆర్సిపి ఇన్‌చార్జ్ పిల్లి సూర్యప్రకాష్, యర్రంశెట్టి సత్యనారాయణ భౌతిక దేహానికి పూలమాలలు అర్పించి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సాంత్వన తెలిపారు. సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com